సామాజిక
**ప్రతిఘటన**

**జనవరి - మార్చి, 2018**

సంపుటి : 1
సంచిక : 2
విడి ప్రతి వెల : రూ. /-20

## విషయసూచిక

1. సంపాదకీయం ---------------- 3
2. డి.ఎస్.ఎం.ఎం. మధురై డిక్లరేషన్ 5
3. సామాజిక వివక్షపై తిరుగుబాటు - 8
4. ఉత్సవాల్లో కుల వివక్షత -------- 10
5. కెవిపిఎస్ రాష్ట్ర 3వ మహాసభలు 12
6. రాష్ట్ర కార్యదర్శి, కార్య వర్గం ---- 17
7. మహాసభలు,
ఉద్యమ దృశ్యమాలికలు -------- 18
8. 2013 భూ సేకరణ చట్టసవరణ బిల్లు 20
9. భారత భూమిలో గోవు స్థానం ----- 21
10. సామాజిక సమస్యలు
సైద్ధాంతిక స్పష్టత ------------ 23
11. ఉద్యమవార్తలు -------------- 26
12. కౌసల్య ఆవేదన --------------31
13. పాటలు-కవితలు--------------33

అడ్రస్ :
**రాష్ట్ర కార్యాలయం,**
గుంటూరు బాపనయ్య నగర్,
సున్నపుబట్టీల సెంటర్,
అమ్మ కళ్యాణమండపం ఎదురు,
విజయవాడ-8
సెల్ : 9490300366
E-mail : apkvps@gmail.com
FB : kvps Andhra Pradesh

**అణగారిన ఆవేదన**

# రాజ్యాంగంపై దాడి

రాజ్యాంగంపైన, రాజ్యాంగ విలువలపైన కేంద్ర మంత్రి అనంతకుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలు ఆరెస్సెస్-బిజెపిలో హద్దులు మీరుతున్న అసహనానికి అద్దం పడుతున్నాయి. లౌకివాదుల మాతృత్వం, పితృత్వం, రక్త సంబంధాలను హేళన చేయడం, మధ్య యుగాల నాటి మను స్మృతిని ప్రశంసించడం, లౌకికవాదానికి ఆలంబనగా వున్న నేటి రాజ్యాంగాన్ని తూలనాడడాన్ని బట్టి సంఘ్ పరివార్ కుయుక్తి ఏమిటో అర్థమవుతున్నది. లౌకిక వాద భావనను రాజ్యాంగం నుండి తొలగించేందుకు రాజ్యాంగాన్ని మార్చేస్తామని కేంద్ర మంత్రి పేర్కొనడం ఆర్ఎస్ఎస్ ఆలోచనకు దర్పణం పడుతోంది. భారత్‌ను హిందూ రాష్ట్రగా మార్చాలనుకుంటున్న కాషాయ శక్తులకు రాజ్యాంగంలోని లౌకక వాదం అడ్డంకిగా కనిపిస్తోంది. రాజ్యాంగాన్ని మార్చేసి, దాన్ని తాలిబాన్ తరహా మత రాజ్యంగా మార్చాలని ఆర్ఎస్ఎస్ పరివారం కలలు గంటోంది. అందుకే కాషాయ శక్తులు లౌకిక వాదం పైనా, భారత రాజ్యాంగం పైనా అవకాశం వచ్చినప్పుడల్లా దాడి చేస్తుంటారు.

రాజ్యాంగంలో లౌకికవాదం అన్న పదాన్ని ఎవరో కొద్ది మంది చొప్పించారన్నట్లు మాట్లాడడం కేంద్ర మంత్రి అవివేకమనుకోవాలా? చరిత్ర తెలియని అజ్ఞానమనుకోవాలా? లౌకికవాదం, ప్రజాస్వామ్య విలువలను రాజ్యాంగానికి నాయకత్వం వహిస్తున్న బూర్జువా భూస్వామ్య వర్గమే ఆనాడు ప్రకటించింది. ఆచరణలో పాలకవర్గ పార్టీలు వీటిని నీరుగార్చుతూ వచ్చాయి. జనవరి 1వ తేదీని సైతం కొత్త సంవత్సరంగా జరుపుకోవద్దని, హిందూ సాంప్రదాయం ప్రకారం చైత్ర మాస ప్రారంభ రోజైన ఉగాదినే కొత్త సంవత్సరంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ నోటిఫికేషన్ జారీ చేయడం మదమెక్కిన మూఢత్వం గాక మరేమిటి? లౌకికత్వమన్న భావన అనేక వక్రీకరణలకు గురైంది. మతాన్ని రాజకీయాలనుంచి పూర్తిగా వేరుచేయడానికి బదులు అన్ని మతాలకు రాజ్య వ్యవహారాల్లో సమానంగా భాగస్వామ్యం కల్పించడమేనన్నట్లుగా ప్రభుత్వాలు దీనిని దిగజార్చాయి. మరీ ముఖ్యంగా కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత లౌకికవాదంపై దాడులు పెచ్చరిల్లాయి. చరిత్రను తిరగ రాసేందుకు ఆర్కియలాజికల్ ఇండియా లాంటి పరిశోధనా సంస్థలను ఆరెస్సెస్‌వాదులతో నింపేయడం, విద్యా, సాంస్కృతిక, పాలనా రంగాల్లోకి మతతత్వవాదులను చొప్పించడం ఒక పథకం ప్రకారం సాగిస్తున్నది. రాజ్యాంగం ఈ దేశ పౌరులకు ఏ మతాన్ని అయినా అనుసరించడానికి, లేదా దేనినీ అనుసరించకుండా వుండేందుకు హక్కును ఇచ్చింది. ఆ హక్కులను కాలరాయడానికి ఆరెస్సెస్-బిజెపి చేస్తున్న యత్నాలకు కొనసాగింపుగానే మంత్రి హెగ్డే వ్యాఖ్యలను చూడాలి.

ఇటీవలి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం వ్యతిరేకత, పాక్ వ్యతిరేకతను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందిన బిజెపి, ఇదే ఫార్ములాను మరింత దూకుడుగా అమలు చేయడం ద్వారా 2019 పార్లమెంటు ఎన్నికల్లో విజయావకాశాలను మెరుగుపరచుకోవాలని చూస్తున్నది. రాజ్యాంగాన్ని మార్చేందుకు పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. ప్రస్తుతం బిజెపికి దాని మిత్రపక్షాలన్నిటినీ కలుపుకున్నా ఆ మెజార్టీ లభించే పరిస్థితి లేదని తెలిసి కూడా రాజ్యాంగ మార్పు గురించి మంత్రి మాట్లాడడంలో ఆంతర్యమేమిటి? అవసరమైతే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసైనా ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చుతుందని మంత్రి చెప్పదలచుకున్నారా? 'భీమ-కొరేగావ్' లో కొన్ని హిందూత్వ సంస్థలు దళితులపై దాడికి, హింసాకాండకు ప్రణాళికలు సిద్ధం చేశాయని చెబుతున్నారు. వీటన్నింటిపై బిజెపి ఈ దేశ ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకోవడానికి బదులు రాజ్యాంగం మార్చడానికే ప్రజలు తనకు అధికారమిచ్చారన్నట్లు మాట్లాడడం దాని తెంపరితనానికి నిదర్శనం. లౌకిక ప్రజాతంత్ర పునాదులను ధ్వంసం చేసేందుకు కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతున్నది. మోడీ ప్రభుత్వం ఆడుతున్న ఈ ఆట దేశ సమైక్యత సమగ్రతలనే ప్రమాదంలో పడేస్తుంది. విభిన్న మతాలు, జాతులు, సంస్కృతులతో కూడిన భారత వైవిధ్యాన్ని దెబ్బతీయాలని చూసే హిందూత్వ శక్తుల ఆగడాలను గట్టిగా ఎండగట్టాలి.

Printed and Published by Andra Malyadri on behalf of Kulavivaksha Vyathireka Porata Sangham, Published from Guntur Bapanaiah Nagar, Sunnapubattila center, opp: Amma Kalyanamandapam, Vijayawada-8, Andhra Pradesh. Printed at Prajasakti Daily Printing Press. Nulakapeta, Tadepalli, Guntur Dt. Editor Andra Malyadri.

# లక్ష్యాల సాధనలో ఏ.పి.ఎస్.ఆర్.టి.సి... విజయాలు




## ప్రయాణీకులకు మెరుగైన సేవలందిస్తూ సాగిస్తున్న ప్రస్థానంలో.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సాధించిన లక్ష్యాలెన్నో... అందులో కొన్ని...

- రోజువారీ సగటు రాబడి రూ.12 కోట్ల నుండి రూ. 13 కోట్ల స్థాయికి పెరుగుదల
- ప్రయాణీకుల ఆక్యుపెన్సీ రేషియో (O.R) 67% నుండి 74%కు పెరుగుదల
- విమాన ప్రయాణాన్ని తలపించే అత్యాధునిక "అమరావతి" (బ్రాండ్ 45 స్కానియా / వోల్వో బస్సులు) అధునాతనమైన 25 గరుడ ప్లస్ బస్సులు రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతాలకు ఏర్పాటు



- ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక ఆసుపత్రి విద్యాధరపురంలో ప్రారంభించబడింది
- విద్యార్థులకు 5 లక్షల ఉచిత బస్సు పాస్‌లు జారీ
- 6 లక్షల విద్యార్థులకు రాయితీ బస్సు పాసులు, వికలాంగులకు ఉచిత బస్సు పాసుల జారీ
- సీనియర్ సిటిజన్లకు బస్సు ఛార్జీలలో (ఏ.సి.బస్సులతో సహా) 25% రాయితీ



- సరసమైన ఛార్జీలతో సరికొత్త రకం అల్ట్రా డీలక్స్ బస్సులు 630 ప్రవేశపెట్టబడినవి
- తెలుగు వెలుగు బస్సుల శ్రేణిలో నూతనంగా అల్ట్రా తెలుగు-వెలుగు బస్సులు ప్రవేశపెట్టబడినది
- ఏసి ఎకానమీ బస్సు సర్వీసు సగం సీట్లు ఏసి, సగం సీట్లు నాన్-ఏసి సూపర్ లగ్జరీ సర్వీసులు నూతనంగా ప్రవేశపెట్టబడినది.



- తిరుపతి, ఒంగోలు, గుంటూరు, అనంతపురంలలో నూతనంగా సిటీ బస్సులు ప్రారంభం
- లాజిస్టిక్స్ మరియు పార్శిల్ సర్వీసులను నూతనంగా ఏర్పాటు చేయడమైనది
- సిటీ బస్సులు, దూర ప్రాంత బస్సులలో వెహికల్ ట్రాకింగ్ సిస్టం ద్వారా బస్ స్టేషన్లలో అత్యాధునిక సమాచార వ్యవస్థ
- అడ్వాన్స్ రిజర్వేషన్ సిస్టం ఆధునీకరణ, మొబైల్ యాప్ మరియు ఈ-వ్యాలెట్ సౌకర్యం ఏర్పాటు
- మొత్తం 13 జిల్లాల్లో బస్సు పాసుల జారీ ప్రక్రియ-పూర్తి స్థాయిలో కంప్యూటరీకరణ
- ప్రతి ఒక్క ఉద్యోగికి సామూహిక భీమా పథకం అమలు ద్వారా రూ.10 లక్షల ప్రమాద భీమా సౌకర్యం ఏర్పాటు
- సర్వీసులో ఉండగా చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాలు
- ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సంస్థ ఉద్యోగులకు జీతభత్యాలలో పెరుగుదల

**డా.ఎం.మాలకొండయ్య, ఐపిఎస్**
వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

**ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.బస్సులలో ప్రయాణించండి - సురక్షితంగా గమ్యానికి చేరండి**

# దళిత శోషణ్ ముక్తి మంచ్ (డియస్‌యమ్‌యమ్)

## మధురై ప్రకటన

## 2వ అఖిల భారత సదస్సు : మధురై, తమిళనాడు

**పాలక వర్గాల** అండదండలతో కుల వివక్ష మరియు కుల అణచివేత ధోరణులు చిరకాలంగా మానవాళిపై దాడి చేస్తు న్నాయి. మానవాళి మనుగడే హానిక రమైన పై వ్యవస్థలకు వ్యతిరేకంగా గతంలో ఒక మేరకు జరిగిన పోరాటాలను ఉధృతం చేయవలసిన అవసరం ఎంత యినా వుంది. కులవ్యవస్థ నిర్మూల నకు, అస్పృశ్యతకు, కులవివక్షతకు, కులఅణచి వేతకు వ్యతిరేకంగాను మరియు సామాజిక న్యాయం కోసం ఐక్య పోరాటాలను ముమ్మరం చేయవలసిన సమయం ఆసన్న మయింది. మోడీ అధికారంలోకి వచ్చాక హిందుత్వ సిద్ధాంతాలకు లోబడిన కులం ఆధారిత సమాజపు ''వుత్కృష్టతను'' పునరుద్ధరించే అంశాన్ని చేపట్టారు. వాస్తవాలను ఆదమరిచే స్థితిలోకి సమాజాన్ని నెట్టేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో ఈ విచ్ఛిన్నకర, తిరోగమన శక్తులు ఉన్మాదపూరితంగా వ్యవహరిస్తు న్నాయి. కులము మరియు మతపరమైన దాడులను నిత్యకృత్యంగా మార్చాయి. కులపరమైన వేధింపులు, 'గౌరవహత్యల' పేర కులాంతర వివాహాలు చేసుకున్న వారిని హతమార్చటాలు బాగా పెరిగాయి. ఉన్నత విద్యాసంస్థల్లోని దళితులు మరియు వెనుకబడిన కులాల విద్యార్థులపై దాడులు చేస్తున్నారు. ప్రజాస్వామిక వాతావరణాన్ని నాశనం చేస్తున్నారు. భిన్నత్వము, బహుళ స్వభావంగల మన సాంస్కృతిక విలువల్ని కూల్చేస్తున్నారు. ప్రశ్నించే మేధావుల గొంతునొక్కి వేయబడుతోంది. వారి కనుసన్నలలో మెలిగేలా ప్రసార సాధనల (మీడియా)ను లొంగదీసుకునేందుకు ఒత్తిడి చేస్తున్నారు. ప్రజల్ని మత ఛాందసులుగా మార్చాలన్న తమ అజండా ముందు మీడియాను మోకరిల్లేలా చేస్తున్నారు.

నయా ఉదారవాదము మరియు ప్రపంచీకరణ శక్తులు తమ దోపిడీని కొనసాగించేందుకు, లాభాలను గరిష్ట స్థాయికి పెంచుకునేందుకు పై వినాశకర వ్యవస్థలనే అక్కున చేర్చుకుంటున్నాయి. ప్రస్తుత ఎన్‌డిఏ ప్రభుత్వం, గత యుపిఏ ప్రభుత్వపు ఆర్థిక విధానాలనే అనుసరిం చడమే గాక, గతకాలపు భూస్వామ్య కులవ్యవస్థను పున: ప్రతిష్టించేందుకు దన్నుగా నిలుస్తున్నది. ప్రజా పోరాటాల ఫలితంగా రాజ్యాంగంలో పొందుపరచబడ్డ దేశ సార్వభౌమత్వము, ప్రజాతంత్ర, లౌకిక పునాదుల కూల్చి వేతను మరింత వేగవం తం చేశాయి. ఆశక్తులు స్వాతంత్రోద్యమ కాలంలో ఆంగ్లేయుల పక్షాన చేరాయి, తర్వాత గాంధీని చంపిన గాడ్సే వారసులకు అండగా నిలిచాయి. అదే ఆర్ఎస్ఎస్ శక్తులు ఇప్పుడు వాస్తవాలను మభ్యపెట్టి వినాశకరమైన దిశగా దేశాన్ని నడుపుతున్నాయి. ఈ శక్తుల్ని ఓడించి, వారిని ప్రధాన స్రవంతి నుండి ప్రక్కకు నెట్టేయాలి. అభివృద్ధి పథంలో దేశాన్ని నడిపించేందుకు, కులరహిత, వర్గరహిత సమాజాన్ని నిర్మించుకునేందుకు మనమంతా ఐక్యంకావలసిన సమయం ఆసన్నమయింది. ఈ కృషిలో కుల పీడనలకు వ్యతిరేకంగా సాగే పోరాటం ప్రజల చేతిలో ఒక ఆయుధంగా మారాలి. కులరహితమైన, వర్గరహితమైన ఒక న్యాయమైన సమాజాన్ని సాధించేదుకు సంఘటితమై పోరాటాలు చేయవలసిందిగా దళితులు మరియు ఇతర ప్రజానీకానికి ఈ సభ పిలుపునిస్తోంది.

**కర్తవ్యాలు :**

1. అనేక నూతన రూపాలలో అస్పృశ్యత ఇప్పటికీ దేశంలో కొనసాగు తున్నది. అవమానకరంగా సంబోధిం చడం, బూతులు తిట్టడం మొదలు కొని, రెండుగ్లాసుల పద్ధతి, దేవాలయ ప్రవేశాన్ని అడ్డుకోవటం, సామాజిక కార్యక్రమాలకు, మతపరమైన పండుగలు, వుత్సవాలకు వారిని దూరంగా వుంచటం, నగరాల్లో ఇళ్లు అద్దెకు ఇవ్వకపోవడం, ఉన్నత స్థానాల్లోని దళిత అధికారులను గుర్తించకపోవడం మొదలైనవి కులవివక్షత అమలౌతున్న తీరుకు కొన్ని వుదాహరణలు మాత్రమే. పై వివక్షలను గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెడుతు న్నాయి. పైగా ఈ దేశంలో కులవివక్షతే లేదన్నట్లుగా ప్రవర్తిస్తున్నాయి. కేవలం ప్రచారంకోసం రూపొందించబడి, వాస్తవంగా ప్రజలకు ఎలాంటి ప్రయో జనం కల్గించని 'స్వచ్ఛభారత్' లాంటి పథకాల మీద ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నారు. కాని క్యాన్సరువంటి ప్రమాదకరమైన కులవివక్ష సమస్యలపై మాత్రం ప్రభుత్వాలు పూర్తిగా మౌనం వహించటం విచారకరం. రాజ్యాంగ నిబంధనల ద్వారా అమలులోకి వచ్చిన ఎస్‌సి కమీషన్ ఇప్పుడు నిర్వీర్యం చేయబడుతున్నది. ఈ పూర్వరంగంలో ప్రజలను చైతన్య పరిచేందుకు "కులవివక్ష వ్యతిరేక జాతీయ సంస్థ''ను తక్షణం స్థాపించ వలసిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ సంస్థ ద్వారా దేశవ్యాపితంగా

ప్రచారం జరగాలి.

2. ఉన్నత పదవుల్లో మరియు రాజకీయంగా వున్నత స్థానాల్లో వున్నవారు కూడా దళితుల్ని కులపరంగా దూషిస్తూ, కులవివక్షకు పాల్పడుతూ నీచంగా మాట్లాడుతున్నారు. అలాంటి వారిని శిక్షించేందుకు వీలుగా ఒక కొత్త చట్టాన్ని రూపొందించాలి. ఎస్‌సి, ఎస్‌టి చట్టాలు, మరియు వుత్తర్వుల అమలు ఆధారంగా రాష్ట్రప్రభుత్వాలకు ర్యాంకులు నిర్ణయించాలి.

3. కార్యనిర్వాహక వుత్తర్వు ('ఎగ్జిక్యూటివ్ ఆర్డర్')ద్వారా 1980లో అమలులోకి వచ్చిన 'ఎస్‌సి స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ (సబ్‌ప్లాన్)ను మోడీ ప్రభుత్వం చెత్తబుట్టలోకి తోసేసింది. 'ఎస్‌సి స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ (సబ్‌ప్లాన్)'కు రాజ్యాంగబద్ధ హామీని కల్పించి పునరుద్ధరించాలి. దాని చట్ట బద్ధతకు, అమలుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రెండూ హామీనివ్వాలి.

4. దేశంలో దళితులపై అత్యాచారాల సంఖ్య పెరుగుతున్నది. ఈ సమయంలో, ఈ అత్యాచారాలకు పాల్పడిన వారు చట్టాల్లో లొసుగులను మరియు అధికారులలో తమకున్న పలుకుబడిని వినియోగించి శిక్షల నుండి తప్పించుకుంటున్నారు. అలాంటి నేరగాళ్ళే 'అత్యాచార నిరోధక చట్టం' (POA) దుర్వినియోగం చేయబడుతోందని గగ్గోలుపెడుతున్నారు. కాని వాస్తవంగా భారతీయ శిక్షాస్మృతి (IPC) క్రింద నమోదైన 34శాతం కేసుల్లో, 'అత్యాచార నిరోధక చట్టం' క్రింద 23శాతం కేసుల్లో మాత్రమే శిక్షలు పడ్డాయి. ఉన్నత న్యాయస్థానాలు సాంకేతిక కారణాలవల్ల జైలు శిక్షపడ్డ నిందుతుల్ని కూడా నిర్దోషులుగా వదిలేస్తున్నాయి. విచారణ మొదలవకుండానే, చార్జిషీటు తయారవకుండానే పెద్ద సంఖ్యలో కేసులు పోలీసు స్టేషన్లలో, కోర్టుల్లో అపరిష్కృతంగా వున్నాయి. 'అత్యాచార నిరోధక చట్టాన్ని శక్తివంతం చేసి, సమర్థవంతంగా అమలు చేయాలి. ఈ చట్టాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు చేపట్టాలి. 'అత్యాచార నిరోధక చట్టానికి, నియమావళికి 2015లో చేసిన సవరణలను అనేక రాష్ట్రాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ముఖ్యమంత్రుల అధ్యక్షతన వున్న 'అమలు కమిటీలు' ప్రతి ఆరు నెల్లకొకసారి సమీక్షించాలని చట్టం నిర్దేశిస్తున్నది. ఇందుకోసం ప్రత్యేక కోర్టులను ప్రారంభించాలి. కానీ అనేక ప్రాంతాలలో ఈ ప్రక్రియ ప్రారంభం కాలేదు. కోర్టులు ప్రకటించిన చోటకూడా ఆ విధి నిర్వహణకు అవసరమైన న్యాయ మూర్తులు, సిబ్బంది లేరు. గోరక్షక దళాలపై సమగ్ర నిషేధాన్ని అమలు చేయాలి.

5. గత మూడు దశాబ్దాలలో నయా ఉదారవాద విధానాల అమలుతో ఆర్థిక వ్యవస్థ 'ఉపాధిలేమి' దశ నుండి 'ఉన్న ఉపాధులు కోల్పోయే స్థితి'కి చేరింది. ప్రభుత్వరంగ సంస్థల పతనంతో రిజర్వేషన్ల అమలు ప్రక్రియ నామమాత్రంగా మారింది. నింపిన అన్ని పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిలోనే నియామకాలు జరపటంవల్ల రిజర్వేషన్లు అమలు కావటం లేదు. ఈ పరిస్థితులలో ప్రభుత్వ రంగం బలపడాలి. రిజర్వేషన్‌లను సమర్ధవంతంగా అమలు జరపాలి. ప్రైవేటీకరణ ముసుగులో ప్రభుత్వరంగంపై జరుగుతున్న దాడిని ప్రతిఘటించాలి. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌లు అమలు జరగటం లేదు. "సానుకూల చర్యల ద్వారా నియామకాలు" అన్న కార్పోరేటు సంస్థల వాగ్దానం గాల్లో కలిసిపోయింది. రాజ్యాంగ నిబంధన ద్వారా ప్రైవేటురంగంలో రిజర్వేషన్లను తప్పనిసరి చేయాలి. దేవాలయ అర్చకుల నియామకాల్లో దళితులకు రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల కేరళ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాన్ని అభినందించాలి. అలాంటి చట్టాల్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాలి. లక్షల సంఖ్యలో వున్న 'మిగిలివున్న (బ్యాక్‌లాగ్) ఖాళీలను' వెంటనే భర్తీ చేయాలి. పదోన్నతులలో రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగబద్ధ హామీని కల్పించాలి. పదోన్నతులు పొందిన వారిని తిరిగి వెనక్కు(డీ ప్రమోట్) పంపడాన్ని ఆపాలి.

6. నయా ఉదారవాద విధానాల అమలుతో దళితులకు, ఆదివాసులకు విద్య, వైద్యం, ఆహారభద్రత మొదలైన ప్రభుత్వ సేవలు లభించక తీవ్రంగా నష్టపోతున్నారు. విద్యా హక్కు చట్టం తెచ్చినప్పటికీ, మిగతా ప్రజలతో పోల్చితే దళితులు విద్యాపరంగా ఇప్పటికీ వెనుకబడి వున్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంత దళితవాడల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక వసతులు, సౌకర్యాలతో మెరుగుపరచాలి. విద్యా హక్కు (ఆర్‌టిఇ) చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. 93వ రాజ్యాంగ సవరణ ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో కూడ రిజర్వేషన్‌లను అమలు పరచాలి. ఈ విధమైన అభ్యున్నతకు అవసరమైన ఆర్థిక వనరులను బడ్జెట్ నుండి కేటాయించాలి. ప్రతి దళితవాడలో అర్హతగల వైద్యుడు, సిబ్బందితో కూడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థాపించాలి. విద్యార్థుల కనీస అవసరాలకు అనుగుణంగా స్కాలర్‌షిప్పుల, ఫెలోషిప్పుల మొత్తాన్ని పెంచాలి. వారికి హాస్టళ్ల

సంఖ్యను పెంచాలి. దళితులందరికీ వారి మతంతో సంబంధం లేకుండా 'ఎస్‌సిలు'గా కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలి.

7. ఉన్నత విద్యాలయాల్లో దళితులు మరియు ఇతర వెనుకబడిన తరగతుల వారు తీవ్ర అణచివేతకు గురవుతున్నారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (హెచ్‌సియు)లో ప్రారంభమై, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటి(జెయన్‌యు), భారత ఫిల్మ్ మరియు టెలివిజన్ సంస్థ (FTII)లోను, బనారస్ హిందూ యూనివర్శిటి (బిహెచ్‌యు)లో ఇటీవల జరిగిన సంఘటనలు ఈ అణచివేతకు నిదర్శనాలు. ఉన్నత విద్యా సంస్థల్లో అణచివేతల నుంచి రక్షణ కోసం "రోహిత్ చట్టం" చేయాలి.

8. దళితుల వెనుకబాటుతనానికి, అణచివేతకు భూమిలేకపోవడం ప్రధాన కారణం. 1970, 1980 దశకాలలో దళితులకు నామ మాత్రంగా కేటాయించిన భూముల్ని కూడా అభివృద్ధి ముసుగులో వెనక్కి లాగేసుకుంటున్నారు. ఆ తర్వాత 2013 కేంద్ర భూసేకరణ చట్టానికి పలు రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన చట్టాలు, సవరణలు ప్రతికూల ఫలితాలనిస్తున్నాయి. అవి దళితులపట్ల శాపంగా మారాయి. దళితుల నుండి విచక్షణారహితంగా చేస్తున్న ఈ బలవంతపు భూ సేకరణలను వెంటనే ఆపాలి. అలాంటి భూముల సేకరణ అనివార్యమైనపుడు, సంపూర్ణమైన, సమగ్రమైన పునరావాసాన్ని ముందస్తుగా కల్పించటాన్ని ఒక షరతుగా పొందు పరచాలి. భూ పంపిణీ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేసేందుకు జిల్లా, తాలూకా స్థాయిలో కార్యాచరణ బృందాలను ఏర్పరచాలి.

9. అభివృద్ధి ముసుగులో కార్పోరేట్లకు కట్టబెట్టిన భూముల్లో ఖాళీగా వున్న భూముల్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. వాటిని దళితులకు, ఇతర పేదలకు పంచాలి. 'భూమి వియోగ విధానాన్ని' రూపొందించి ఆ భూములను దళితుల శ్మశానవాటికలకు, ఇళ్ల స్థలాలకు, వ్యవసాయానికి కేటాయించేందుకు ప్రాధాన్యత నివ్వాలి. ప్రతి గ్రామీణ దళిత కుటుంబానికి కనీసం రెండు ఎకరాలకు తగ్గకుండా భూమిని కేటాయించేందుకు హామీ ఇస్తూ చట్టం చేయాలి. ఆ భూములకు కనీసం ఒక పంటకైనా సాగునీటి వసతి కల్పించాలి.

10.ప్రతి నిరుద్యోగ దళితుని నైపుణ్యాల అభివృద్ధి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. అనంతరం వారికి ఒక బ్యాంకు రుణం ఇచ్చే విధంగా హామీ ఇవ్వాలి. దళితుల్లో రైతులకు, కౌలుదార్లకు, చిన్న పారిశ్రామిక వేత్తలకు ఇచ్చే రుణాలన్నీ ప్రాధాన్యతా రంగ రుణాల జాబితాలో చేర్చాలి. ఈ చిన్న పారిశ్రామికుల ఉత్పత్తులను ప్రభుత్వమే సేకరించే విధంగా హామీ వుండాలి. దళితులు కొత్తగా ప్రారంభించిన పరిశ్రమలు మరియు చిన్న పరిశ్రమలు జయప్రదంగా నడిచేందుకు చేయూతనిచ్చే ఒక 'సమన్వయ విభాగాన్ని' ప్రభుత్వం స్థాపించాలి.

11. సమాజం వేగంగా ఆధునీకరించబడుతున్నది. ఊహించిన విధంగా కులాంతర వివాహాలు అంతే వేగంతో పెరగటంలేదు. అందుకు ప్రభుత్వ ప్రోత్సాహం లేదు. పైగా కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులపై కుల దురహంకారులు దాడులు చేస్తున్నారు. తెలంగాణా, తమిళనాడుల్లో కూడా ఇటీవల పరువు హత్యలు పెరిగాయి. కులాంతర వివాహాలు చేసుకొనేందుకు ముందుకు వచ్చేవారి రక్షణకు భరోసానిచ్చే చట్టాన్ని వెంటనే తేవాలి.

12. మనుషులతో పాకీపని చేయించటాన్ని చట్టపరంగా నిషేధించినా ఆ దురాచారం ఇంకా కొనసాగుతున్నది. మన దేశ రాజధాని ఢిల్లీలో గత మూడు నెలల్లో ఈ పని చేస్తూ పది మంది మరణించారు. ఈ అమానుష వ్యవస్థను వెంటనే రద్దుచేయాలి. మురుగు కాల్వలు, ట్యాంకులు, మరుగుదొడ్లు శుభ్రపరిచేందుకు ఆధునిక యంత్రాలను, సామగ్రిని వినియోగించాలి.

**విజ్ఞప్తి :**

కులవ్యవస్థకు, కులవివక్షతకు వ్యతిరేకంగాను మరియు సామాజిక న్యాయం సాధన కోసం అన్నితరగతుల ప్రజలు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, వర్గసంఘాలు, ప్రజాస్వామ్య, అభ్యుదయ సంఘాలు మరియు రాజకీయ పార్టీలు తమ భిన్నాభిప్రాయాలకు అతీతంగా ఏకమై పోరాడాల్సిందిగా డిఎస్‌యంయం ద్వితీయ జాతీయ సదస్సు విజ్ఞప్తి చేస్తున్నది.

ఈ లక్ష్య సాధనకు ప్రజాస్వామ్య శక్తులు, సంస్థలు, ప్రజలందరి సహకారం తీసుకోవాలి. ప్రజా ప్రతినిధు లందరూ సంబంధిత చట్టసభల్లో ఈ సమస్య లను ఎలుగెత్తి చాటి పై డిమాండ్లకు అనుకూలంగా చట్టాలు సాధనకు చొరవ చూపాలి. అన్ని రాజకీయ పార్టీలు ముందు కొచ్చి ఈ డిమాండ్లను బహిరంగంగా బలపరచాలి. రాబోయే బడ్జెట్ సమావేశాలలో ఆందోళనలకు, పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలందరికీ ఈ సభ పిలుపునిస్తున్నది. అణచివేతకు గురౌతున్న ప్రజలందరూ ఏకమై 'న్యాయం కోసం పోరాటం' చేయవలసిందిగా ఈ సభ విజ్ఞప్తి చేస్తున్నది.

# దళిత శోషణ్ ముక్తి మంచ్ సామాజిక వివక్షపై తిరుగుబాటు

## మధురైలో జరిగిన మహాసదస్సులో శంఖారావం

నవంబరు 4,5,6 తేదీలలో మధురై లో దాదాపు 450 మంది ప్రతినిధులతో జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది ప్రారంభానికి ముందు కులవివక్షపై తిరుగుబాటు చెసిన మహనీయులందరికి నివాలులర్పించడం జరిగింది. దీనికి ముందు లోగో అవిష్కరణ చేయడం జరిగింది. 4వ తేది మధ్యాహ్నం 4:30గం॥ లకు సభాధ్యక్షులు కె. రాధాకృష్ణ సంతాప తీర్మాణం ప్రవేశ పెట్టారు. డిఎస్ఎమ్ఎమ్ ప్రారంభ నాయకులలో ఒకరైనా త్రిపుర మాజీ మంత్రి అనిల్‌సర్కార్ మరో ప్రారంభ సభ్యులైనా పశ్చిమబెంగాళ్ మాజీ మంత్రి కాంతిబిస్వాష్ క్యూబా విప్లవ యోధుడు అమెరికా సామ్రాజ్యవాధాన్ని ఎదురొడ్డిన ధీరుడు ప్రెడల్ కాస్ట్రో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.ఆర్ కృష్ణయ్య, మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్‌కలాం, సిపిఐ మాజీ జనరల్ సెక్రటరీ ఎబి బర్ధన్, హిందూమతోన్మాద తుపాకి గుండ్లకు బలైనా చరిత్ర కారుడు రచయిత గోవింద్ పన్సారే, ఎమ్ఎమ్ కల్బుర్గి, మతోన్మాద గుండాలు బలితీసుకున్న కన్నడ పత్రికా అధిపతి గౌరీలంకేస్ మరియు నరేంద్ర దబోల్కర్, జెఎన్‌యు దళిత రచయిత తులసీరామ్, ఆంధ్రప్రదేశ్ కె.వి.పి.ఎస్ నాయకులు తవనం చెంచయ్య, ప్రముఖ శాస్త్రవేత్త హేతువాది అయిన పిఎమ్ భార్గవ, ప్రఖ్యాత బెంగాలీ రచయిత మహశ్వేతదేవి, తమిళ అభ్యూదయ రచయితలకు ఈ మహాసభ సంతాపం తెలియజేసింది. హైదారాబాద్ యూని వర్సిటి క్యాంపస్‌లో కులవివక్షతకు భలైన వేముల రోహిత్, జెఎన్‌యు విధ్యార్ధి ముత్తు కృష్ణన్, ఆంధ్రప్రదేశ్‌లో దళిత మానవ హక్కుల నాయకులు ప్రముఖ న్యాయవాధి బొజ్జాతారకం, ప్రముఖ దళిత రచయిత కాలేకురి ప్రసాద్, మరియు కులవివక్ష వ్యతిరేఖ పోరాటంలో అమ రులైన వారం దరికి ఈ మహాసభ సంతాపం ప్రకటిం చింది. ఆహ్వాన సంఘ అధ్యక్ష ఉపన్యాసాన్ని శ్రీ కె. శ్యామ్యుల్ రాజు చేశారు.



సదస్సు ప్రారంభిస్తున్న డా॥ ప్రకాష్ అంబేద్కర్

అధ్యక్షవర్గంగా శ్రీయుతులు రాధాకృష్ణ, పంపత్ కుమార్, రామచంద్ర డోంబ్, మమత గార్లు వ్యవహరించారు. శ్రీయుతులు ప్రకాష్ అంబేద్కర్ ప్రారంభ ఉపన్యాపం చేశారు. ఆయన మాట్లాడుతూ డిఎస్ఎమ్ఎమ్ మహాసభలు ప్రారంభించి నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. దేశంలో నేటికి ఆర్ధిక, సామాజిక వివక్షత ఉంది. అలహాబాద్ యూనివర్సిటిలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ పెద్ద చర్చ నిర్వహిం చడం జరిగింది. అందరికి ఓటు హక్కు చట్టం ముందు అందరూ సమానం గూర్చి చర్చలు జరిపారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం హిందూ దేవాలయంలో దళితులను పూజారులుగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల దళితులు ఇతర అట్టడుగు తరగతుల ప్రజలు చదువుకునే అవకాశం కొల్పోతున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. విద్యా వైద్యం రోజురోజుకు దళితులకు దూరం అవుతున్నదని ఆయన అన్నారు. నిచ్చెన మెట్లు కులవ్యవస్థ మనువాదాన్ని బిజెపి ప్రభుత్వం కొత్త తరహాలో అమలు చేసి దళితులను బానిసలు చేస్తున్నారని విమర్శించారు. ఆర్ధిక విధానాలల్లో బిజెపికి కాంగ్రెస్‌కు తేడా లేదని ఈ రెండింటికి ప్రత్యామ్నాయంగా వామపక్షాలు దళిత సంఘాలు ఇతర సామాజిక తరగతులు ఐక్యంగా కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రముఖ మాజీ ఐఎఎస్ అధికారి కృష్ణన్ మాట్లాడుతూ డిఎస్ఎమ్ఎమ్‌కు ఒక విజన్ ఉండాలన్నారు. పుట్టుకలో ఎక్కువ తక్కువ కులాలు ఉండవు. కొన్ని ప్రత్యేక అంశాలు దృష్టిలో పెట్టుకొవాలి. ప్రొటెక్షన్ (సంరక్షణ) పవర్ (శక్తి) కై పోరు సాగించాలని దళితులపై దాడులను నివారించడానికి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కాని ఏ రాష్ట్రం ఏర్పాటు చేయలేదని విమర్శిం చారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యా చారాల నిరోధక చట్టం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్స్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశాడు. డిఎస్ఎమ్ఎమ్ జాతీయ నాయకులు వి. శ్రీనివాసరావుగారు నిర్మాణ రిపోర్టు ప్రవేశ పెట్టారు. డిఎస్ఎమ్ఎమ్ మొదటి సదస్సు నవంబర్‌లోనే జరిగిందని ఈ మూడు సంవత్సర కాలంలో వచ్చిన మార్పులు అనేకం ఉన్నాయని ఆయన అన్నారు. అనేక కొత్త సమస్యలు, సవాళ్లను మనం ఎదుర్కొన్నం ఉధ్యమాలు నిరసన కార్యక్రమాలు చేపట్టాం. గతంలో 9 రాష్ట్రాలలో డిఎస్ఎమ్ఎమ్ ఉంటే నేడు 21 రాష్ట్రాలకు విస్తరించిందని అన్ని రాష్ట్రాలల్లో జిల్లా స్థాయి వరకు ఉధ్యమం విస్తరిం చిందని ఆయన అన్నారు. సరళీకరణ విధానాలు అమలైన తరువాత మతతత్వ పాలనలోను అనేక దాడులు జరుగు

తున్నాయి. దీనికి వ్యతిరేఖంగా అందర్ని కలుపుకొని విశాల వేదిక ఏర్పాటు చేసి పోరాడుతున్నాం. అనేక మందిని మనతో కలిసివచ్చే వారిని కలుపుకు పోవాలి. డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ 125వ పుట్టిన రోజు సందర్భంగా ఢిల్లీలో సదస్సు నిర్వ హించి దళిత పార్లమెంట్ నిర్వహించ మని అన్నారు. దళిత స్వాభిమాన్ సంఘర్షన సమితి ఎర్పాటు చేసి ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ అనేక చోట్ల సదస్సులు నిర్వహించమని చెప్పారు. తమిళనాడులో మంచి అనుభవాలు ఉన్నాయి. అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఉద్యోగులే ఆర్గనైజ్ చేస్తున్నారు. దీని ద్వారా అనేక మంది ఉ ద్యోగాలు పొందారు. ఏదైనా ఘటన జరిగితే వెంటనే మన జోక్యం ఉండాలని చొరవ పురగాలని ఆ తరువాత అందర్ని కలుపుకొని ఉధ్యమం నిర్వహించాలని మనరాష్ట్రంలో గరగపర్రును ఉదాహరణగా చూపించారు. గ్రామ గ్రామాన మన సంస్థను విస్తరింప చేసి. గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ముందుకు తీసుకొని పోవాలన్నారు.

5వ తేదిన వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన ప్రతినిధులు రోజంతా చర్చలు జరిపి వారి అనుభవాలను వివరించారు. మతతత్వ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, మైనార్టీలపై దాడులు ఏవిధంగా పెరిగింది రాష్ట్రాల ప్రతినిధులు వివరించారు. దేశ వ్యాప్తంగా సబ్‌ప్లాన్ చట్టం తీసుకరావాలని ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధక చట్టాన్ని పగడ్బం దీగా అమలు చేయాలని ప్రైవేటు రంగంలో రిజర్వేషన్స్ అమలు చేయాలని మరికొన్ని తీర్మాణాలు అమలు చేయడం జరిగింది. 6వ తేది ఉదయం 9:30 గం॥లకు కన్వీనర్ పెట్టిన నివేదికపై జరిగిన చర్చలకు సమాధానం చెబుతూ డిఎస్ఎమ్ఎమ్ ను దేశవ్యాప్తంగా అభివృద్ధి పరుచుకొవాలని అందుకు కార్యకర్తలు నడుంబిగించి పనిచేయాలని ఆయన ఉద్బోదించారు. ముగింపుగా దళిత సోషన్‌ముక్తిమంచ్ నాయకులు శ్రీ బి.వి. రాఘవులు గారు మాట్లాడుతూ వివిధ వక్తలు మాట్లాడిన విషయాల పట్ల డిఎస్ఎమ్ఎమ్ అవ గాహనను వివరించారు. దళితులు సామాజిక తరగతులు వామపక్షాలు కలిసి మతతత్వ శక్తులను మట్టి కరిపించాలి. రాజ్యాధికారం రావాలంటే కులదృక్పదంతో పనిచేస్తే కుల సంఘాలల్లో ఉన్న సంపన్న వ్యక్తులే ఆటంకపరుస్తారని కావునా కులదృక్పదంతో కాకుండా కష్టజీవులను సమీకరించి పోరు చేయాలని అప్పుడే రాజ్యాధికారం కష్టజీవులకు బహుజనులకు దక్కుతుందని ఆయన అన్నారు. దేశంలో అట్టడుగువర్గాలల్లో చదువుకుందామంటే చదువు అందుబాటులో లేదని చదువుకున్నా అట్టడుగున ఉన్న సామాజిక తరగతుల్లో ఉన్న యువతీయువకులకు ఉద్యోగాలు రావడంలేదని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ఉధ్యోగాలు రావడం లేదని ఆయన అన్నారు. రిజర్వేషన్ల సమస్య పరిష్కారం కావాలంటే ఓపెన్ టెస్ట్ నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వాలని కొంతమంది సూచిస్తున్నారని ఇది సరికాదన్నారు. సంపద ఉండి అన్ని అవకాశాలు ఉన్న వారితో దళితులు పోటీ పడలేరని ఆయన వివరించారు. సామాజిక వ్యవస్థకు వ్యతిరేఖంగా అట్టడుగు తరగతుల ప్రజానీకం పై మోడీ వేస్తున్న భారాలకు వ్యతిరేఖంగా పోరాటాలు చేయాలని ఆయన సూచించారు. చివరలో డిఎస్ఎమ్ ఎమ్ కేంద్ర కార్యవర్గాన్ని ఎనుకొవడం జరిగింది. ఆలిండియా అధ్యక్షప్రధాన కార్యదర్శులుగా కేరళ నుండి రాధాకృష్ణ, బెంగాళ్‌నుండి రామచంద్రడోంబ్ ఎన్నికైనారు. మన రాష్ట్రం నుండి ఆంద్ర మాల్యాద్రి కార్యదర్శిగా కొత్తపల్లి సుబ్రమణ్యం కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సాయంత్రం 4 గం॥లకు వేలాది మందితో మధురై పట్నంలో భారీ ప్రదర్శన జరిగింది. అనంతరం గొప్ప బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాట్లాడుతూ సభికులను ఉత్రుతలూగించారు. కేరళలో నిరుద్యోగ యువతకోసం పెట్టిన పథకాలను సంక్షేమ పథకాలను వివరించారు. కేరళలో దళితులను ప్రధానమైన ఆలయాలల్లో పూజార్లుగా నియమించామని చెప్పిన వెంటనే బహిరంగ సభలో పాల్గొన్న జనం ఈలలు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.

మహాసభలో పాల్గొన 450 మంది ప్రతినిధులు వివక్షతకు వ్యతిరేకంగా పోరడతామని ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని దళిత సోషన్‌ముక్తిమంఛ్‌ను దేశ వ్యాపితంగా బలోపేతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. 3 రోజుల పాటు జాతీయ సదస్సును జయప్రదంగా నిర్వహించిన తమిళనాడు రాష్ట్ర కుల నిర్మూలన సంఘానికి మహాసభ ధన్యవాదాలు తెలిపింది.

మాజీ పార్లమెంట్ సభ్యులు వివక్షతపై రాజీలేని పోరాటం చేస్తున్న నాయకుడు తిరుమవలవన్ సందేశం ఇచ్చారు. 6గం॥లకు ప్రాంరంభ సభ ముగిసింది. 6:30గం॥లకు తిరిగి మహాసభ ప్రారంభమైంది.

డిఎస్ఎమ్ఎమ్ జాతీయ కన్వీనర్ రాధాకృష్ణణ్ కార్యక్రమాల రిపోర్టు ప్రవేశపెట్టారు. నివేదికను వివరిస్తు సామాజీక అనచివేత, అంటరానితనానికి వ్యతిరేఖంగా దేశంలో అనేక పోరాటాలు జరిగాయి. దళితులపై దాడులు జరిగిన వాటిలో 1.13వేలు కేసులు నమోదు కాగా దాడులు చేసినవారే దళితులపై తిరిగి కౌంటర్ కేసులు పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేదించిన నేటికి కొనసాగుతుందని పేర్కొన్నారు. దళిత స్త్రీలు సెక్స్‌వల్ వేదింపులకు గురౌతున్నారు. ఢిల్లి లాంటి మహానగరంలో మాన్యువల్ స్కావెంజ్ నిషేధించిన మ్యాన్‌హోల్‌లో స్కావెంజ్ ట్యాంకర్‌లో పడి 13 మంది చనిపోయారు. భవిష్యత్‌లో ఐక్య ఉద్యమాల ద్వారా వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని చెప్పారు.

**– దడాల సుబ్బారావు**

# ఉత్సవాల్లో కులవివక్షత

2016 జూలైలో చిత్తూరు జిల్లా పచ్చికాపల్లంలో చెలరేగిన వివాదం ఉత్సవాల్లో కొనసాగుతున్న కులవివక్షతను ఎత్తిచూపుతుంది. ఆనాడు మహాభారత ఉత్సవాల్లో బకాసురుడి కుంబానికి బండి కట్టకుండా అగ్రకుల పెత్తనందారులు అడ్డగించడంతో ఈ సమస్య వెలుగులోకి వచ్చింది. దీనికి నిరసనగా దళితులు అక్కడికక్కడే దర్నా చేయడం వారికి మద్దతుగా కేవీపీఎస్ రంగంలోకి దిగడంతో ఈ సమస్య ప్రపంచం దృష్టికి వచ్చింది. ఇలాంటి మహాభారత ఉత్సవాలు చిత్తూరు జిల్లా వ్యాప్తంగా జరుగుతుంటాయి. కొద్దిచోట్ల మాత్రమే అన్ని కులాలు పాల్గంటుండగా ఎక్కువ చోట్ల కులవివక్షత దారుణంగా కొనసాగుతుంది. దానికి అగ్రకులస్థులు చెప్పే కారణం చాలా హాస్యాస్పదంగా ఉంటుంది. దళితులు ఉత్సవాల్లో పాల్గన్న దేవుడికి ముట్టుకున్న అందరూ సమానంగా పూజలు నిర్వహించినా అనర్థాలు జరుగుతాయని ప్రచారం చేస్తున్నారు. ఇది మూఢత్వం మాత్రమే కాదు.. దీని వెనక అగ్రవర్ణ దురహంకారం ప్రతిబింబిస్తుంది. అణగారిన కులాలను అణిచిపెట్టేందుకు అగ్రకుల పెత్తనందారులు ముఢనమ్మకాలను సాధనంగా వాడుకుంటున్నారు. ఇదే జిల్లాలో ప్రతిసంవత్సరం గంగమ్మ జాతర జరుగుతుంటుంది.

ఆ సందర్భంగా దున్నపోతుల్ని బలిస్తుంటారు. దీన్ని తలనరికే బాధ్యత దళితులది. ఒకే కత్తివేటికి తల తెగి పడిపోకపోతే ఆ పని చేసే దళితులపై అగ్రకులస్థులు దాడిచేసి విపరీతంగా గాయపరుస్తారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ దుష్ట సంప్రదాయాన్ని దళితులకు ఉన్న ఒక ప్రత్యేక హక్కుగా ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి దురాచారాల్ని ఆంధ్రప్రదేశ్ అంతటా వివిధ రూపాల్లో కనిపిస్తూనే ఉంటాయి. అంతేకాదు, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సాలతో పాటు ఉత్తర భారతదేశంలో కూడా ఇలాంటి దురాచారాలు కనిపిస్తూనే ఉంటాయి.

మనదేశంలో జరిగే ఉత్సవాల్లో చాలా రకాలున్నాయి. ఇప్పటికీ అనేక చోట్ల గ్రామదేవతల ఉత్సవాలు జరుగుతుంటాయి. అలాగే, రాష్ట్రవ్యాప్త, దేశవ్యాప్త పండుగలు ఉన్నాయి. ఈ ఉత్సవాలు, జాతరలు, పండుగలు అన్నింటిలోనూ కులవివక్ష ప్రతిబింబిస్తుంటుంది. నిచ్చెన మెట్ల స్వబావం కలిగిన కులవ్యవస్తను బట్టి ఆయా కులాల పాత్ర నిర్ణయించడం జరుగుతుంది. పెత్తనం చేసే వాళ్లు దేవుడికి దగ్గరగానూ చాకిరి చేసే వాళ్లు దేవుడికి దూరంగానూ నిలబడతారు. దళితులు దేవుడిని ముట్టుకుంటే దేవుడు మైలపడ్డాడని విగ్రహాలనే పారేసిన ఘటనలు కోకొల్లలు.

ఇటీవల కర్నాటకలోని అసం జిల్లాలోని ఓ గ్రామంలో దళితులు గుళ్లోకి ప్రవేశించారని దేవుడినే బహిష్కరించారు ఆ గ్రామ పెత్తనందారులు. వారికి దేవుడి మీద భక్తి కన్నా కుల ఆధిపత్యం మీద యావెక్కువ. కర్నాటకలో ఉడుసులమ్మ దేవత (సిడి) ఉత్సవాల్లో దళితుల పట్ల చాలా రాక్షసంగా వ్యవహరిస్తుంటారు. ఒక కొయ్యకు ఇనప హుక్కు కట్టి ఆ హుక్కుకి దళితులని వేలాడదీస్తారు.. దళిత మహిళల చేతనే ఆ హుక్కుకి తాళాలు తగిలింప చేస్తారు. ఇది చేయడానికి తిరస్కరించినందుకు దళితులపై దాడిచేశారు. తమిళనాడులో అనేక గ్రామాల్లో స్థానిక పంచాంగం ప్రకారం ఆదిమాసంలో (జులై, ఆగస్టు మధ్య) దళితుల్ని పాల్గన్నకుండా బహిష్కరిస్తారు. దానికి నిరసనగా కొన్ని చోట్ల దళితులు ముస్లిం మతాన్ని స్వీకరించిన సందర్భాలున్నాయి. పండుగలు, ఉత్సవాల పేరిట దళిత స్త్రీలను దేవదాసీలుగా మార్చి దేవుడికి అర్పించి తదనంతరం వేశ్యలుగా మారుస్తుంటారు. అత్యంత హేయమైన దేవదాసీ వృత్తికి దైవత్వం ఆపాదించి కొనసాగించాలని జరుగుతున్న ప్రయత్నాలను దళిత హక్కుగళ సమితి (డిహెచ్ఎస్) ప్రతిఘటించింది. వారు సంప్రదాయ వృత్తిని స్వీకరించకుండా వారి బిడ్డలకు చదువులు చెప్పించి అందరిలా గౌరవంతో బ్రతకడానికి దారి చూపింది. ఉడిపి మఠంలో మఠాధిపతులు తిని విసిరేసిన ఆకుల మీద పొర్లు దండాలు పెట్టుకుంటూ తమ పాపాలు కడిగేసుకోవాలని చెప్తుంటారు. దీనిపై పెద్దఎత్తున ప్రతిఘటన జరిగింది.

ఏ ఉత్సవం జరిగినా మొదట ఊళ్లో డప్పుకొట్టి చాటింపు వేసేది దళితులే. వాటికి కావాల్సిన సరంజాన్ని సేకరించేది దళితులే. దేవుడికి దివిటీలు వెలిగించి పట్టుకునేది దళితులే.. గంటకొట్టుకుంటూ ముందు నడిచేది దళితులే.. కాని ఎక్కడా దేవుడి దగ్గరికి రానివ్వరు. పూజలు చేయనివ్వరు దూరం నుండే టెంకాయ కొట్టుకొని దండం పెట్టుకోవాలి, హారతి ఇవ్వాలి.. మెట్ల కిందనుంచే వైదొలిగి పోవాలి. ఇదంతా దేవుడి పేరుతో సంపన్నవర్గాలు పాటిస్తున్న వివక్ష. దేవుడి ఊరేగింపులని గ్రామంలోని అగ్రవర్ణాల వీధుల్లో తిప్పుతారే తప్ప దళితుల వాడల్లోకి తీసుకువెళ్లరు. దళిత దేవుళ్లను కూడా వేరుచేసారు. దళితవాడల్లోనే తమ భక్తిని చాటుకోవడానికి చిన్న దేవాలయాలను కట్టుకుంటున్నారు.

ఈ వివక్షతను ప్రశ్నించలేని నిస్సహాయస్థితిలో దీని నుంచి భయటపడటానికి మత మార్పిడిని ఓసాధనంగా ఉపయోగించుకున్నారు. అయినా అక్కడా వీడవదలలేదు.. క్యాథలిక్కుల్లో సైతం కులవివక్షత ఉందని

వారే ఇటీవల ఓ సర్వేలో గుర్తించి ప్రకటించారు. ఇస్లాం, బౌద్ధం తదితర వాటిల్లో కూడా భారతదేశంలో వివక్షత కొనసాగుతూనే ఉంది. దీని బట్టి మతం మారినంతమాత్రాన కులవివక్షత అంతం కాదని అర్థమవుతోంది.

ఉత్సవాల్ని బహిష్కరించడం లేదా బయట ఉండటం లేదా సొంతంగా గుళ్లు కట్టుకోవడం లేదా అసలు ఊరి నుంచే బయట ఉండటం కులవివక్షతను రూపుమాపదు. తప్పించుకునే కొద్దీ కులమహమ్మారి వెంటపడుతూనే ఉంటుంది. ఎదురుతిరిగిన చోట కులవివక్షత వెలుగులోకి వస్తున్నది. ప్రశ్నిస్తే అశాంతి వస్తుందని అధికారులు కూడా దళితులకు సహకరించడం లేదు. ఎక్కడైన ఘర్షణలు వస్తే రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్య తీసుకోవడానికి బదులుగా రాజీ చేసుకొనమని దళితులపై అధికారులు ఒత్తిడి చేస్తుంటారు. ఆచార సాంప్ర దాయాలను పాటించాలని సూక్తులు వల్లిస్తుంటారు. అగ్రకులాలకు చెందిన అధికారులే కాదు,, దళిత, ఆదివాసీకి చెందిన అధికారులు కూడా ఇదే వైఖరిని అవలంభిస్తారు. కొంతమంది పిరికితనాన్ని, తప్పించుకునే ధోరణి (ఎస్కేపిజమ్)ని నూరిపోస్తారు. ఈ పద్ధతి ద్వారా సమస్య పరిష్కారం కాదని చరిత్ర నిరూపించింది.

హిందూ మతం, విలువలు, భారతీయత వంటి పదాల మాటున తన మతోన్మాద విశ్వరూపాన్ని దాచుకుంటున్న ఆర్యస్యస్ ఏ నాడూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర లేదు. పోరాడటం అటుంచి కనీసం వ్యతిరేకంగా మాట్లాడిన సందర్భం కూడా లేదు. వారి దృష్టిలో కులం హిందూత్వలో చాలా పవిత్రమైన వ్యవస్థ. ఆయా కులాల వారీ పని విభజన వల్ల సమాజం అభివృద్ధి అవుతోంది. దాన్ని ప్రశ్నించడం నిరర్ధకం. అందులో ఉండే లోపాల్ని సరిదిద్ది కులాన్ని కొనసాగించాలనేది వారి సిద్ధాంతం. వారు ప్రతి పండుగనూ, ఉత్సవాన్ని మతోన్మాద వ్యాప్తికి ఉపయోగించుకుంటుంటారు. మత ఘర్షణలను రెచ్చగొట్టడానికి పథకాలు పన్నుతుంటారు. ముస్లింలకు వ్యతిరేకంగా దళితుల్ని బలిపశువులుగా మారుస్తుంటారు. వారి దృష్టిలో దళితులు అగ్రకులాల పెత్తనం కోసం త్యాగాలు చేయాలి. అదే హిందూ సత్సంప్రదాయం. గుడులు, ఉత్సవాల్లో సమానత్వాన్ని పాటించాలని దళితులు చేసే పోరాటంలో వారెప్పుడూ అగ్రకులాల పక్షాన్నే నిలబడ్డారు. దళితుల పక్షం నిలబడ్డ ఘటన ఒక్కటంటే ఒక్కటీ లేదు. అదీ వారి చరిత్ర.

చరిత్రలో ఇలాంటి దుష్ట సంప్ర దాయాలకు వ్యతిరేకంగా ఎందరో సంస్కర్తలు ముందుకొచ్చారు. ప్రజల్ని సమీకరించి, ప్రచారాలు నిర్వహించి ఆపడానికి ప్రయత్నించారు. మొత్తంగా మార్చలేకపోయినా ఎంతో కొంత మారడానికి అది దోహదపడింది. ఇలాంటి సంస్కర్తల్లో కర్నాటకలో బసవేశ్వరుడు, ఆంధ్రలో బ్రహ్మనాయుడు, వేమన, తమిళనాడులో రామస్వామినాయకర్, ఉత్తరాదిలో రవిదాస్, బెంగాల్‌లో రాజా రావెమ్మోహన్‌రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, మహారాష్ట్రలో జోతిబాపూలే, సావిత్రీబాయి పూలే లాంటి ఎందరో త్యాగధనులు కులానికి వ్యతిరేకంగా, కట్టుబాట్ల పేరుతో సాగుతున్న అనాచారాలకు వ్యతిరేకంగా గళం విప్పారు.

ఆధునిక యుగంలో అంబేద్కర్, గాంధీ, సుందరయ్య, నంబూద్రిపాద్ లాంటి వారు కులాన్ని ప్రతిఘటించారు. ఇప్పుడు కాల్బుర్గీ లాంటి వారు ఇలాంటి దురాచారాలకు వ్యతిరేకంగా ప్రచారాందోళనలు నిర్వహించినందుకు మతోన్మాదుల చేతిలో బలయ్యారు. ఇలాంటి సామాజిక, సంస్కరణోద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి కులం పేరుతో సాగే అనాచారాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలు ఎంతో కొంత మార్పులను, ఫలితాలను తీసుకొచ్చింది. అయినా ఇప్పటికీ అనేక చోట్ల ఈ దురాచారాలు కొనసాగడం చూస్తూనే ఉన్నాం. దీనికి కారణం పాలకులు వత్తాసు. ప్రభుత్వ యంత్రాంగం మద్దతు. దీనిపై పోరాటాన్ని కొనసాగించాలి.

ప్రభుత్వాలు కూడా ఉత్సవాలను మత సాంప్రదాయాలను బట్టే నిర్వహిస్తుంటారు. ఆచారసాంప్రదాయాలకే పెద్ద పీట వేస్తుంటారు. పౌరహిత్యం అంటే.. బ్రాహ్మణులే చేయాలని దేవుళ్లపై, దేవాలయాలపై పెత్తనం అగ్రకులాలే చేయాలని పెత్తనందారుల కాళ్ల కింద పడి చాకిరి చేసేవాళ్లుగా దళితులు ఉండాలని అనే భావన పవిత్రమైన యగ్నం లాగా ప్రభుత్వాలు భావిస్తుంటాయి. అందుకనే వారు ఎక్కడా ఉత్సవాల్లో దళితుల్ని భాగస్వాముల్ని చేయడానికి ఒప్పుకోరు, ప్రోత్సహించరు, హర్షించరు. అలాంటి ప్రయత్నం చేసేవారిపై దండెత్తుతుంటారు. రాజ్యాంగాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేసిన అధికారులే దాన్ని ఉల్లంఘిస్తున్నారు. రాజ్యాంగం రీత్యా మనుషులంతా సమానమే. కులవివక్షతను పాటించ కూడదు. కానీ ఏ ఉత్సవాల్లోనూ ప్రజా ప్రతినిధులైనా, మంత్రులైనా దళితుల్ని పక్కన పెట్టుకోరు. కనీసం వారు ఎక్కడున్నారో, వారి స్థానం ఏమిటో కూడా గుర్తించరు. ఓట్ల కోసం పెత్తనందారుల ఆదేశానుసారం నడుచుకుంటారు. ఈ పద్ధతి మారాలి. దీనికి వ్యతిరేకంగా యావత్ ప్రజానీకాన్ని సమీకరించి ఉద్యమాన్ని నిర్వహించాలి. ఉత్సవాల్లో కులవివక్షతకు వ్యతిరేకంగా మూఢ నమ్మకాల్ని రూపుమాపటానికి పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం చేయాలి. ఇందుకోసం లౌకిక, ప్రజాతంత్ర శక్తులు, ప్రగతిశీలురు, యువతరం ఉద్యమించాలి.

**– వి. శ్రీనివాసరావు**

# మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయంగా లాభపడాలని చూస్తోంది

కేంద్రంలో ఉన్న బిజెపి దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తోందని దళిత్ సోషణ్ ముక్తిమంచ్ జాతీయ సమన్వయకర్త వి శ్రీనివాసరావు విమర్శించారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మూడవ రాష్ట్ర మహాసభలు తవనం చెంచెయ్య నగర్ (ఎస్ఎస్ఎన్ ఇంజనీరింగ్ కాలేజి)లో ఉత్సాహ పూరితమైన వాతావరణంలో అటహాసంగా జరిగాయి. కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి సుబ్రమణ్యం, నాయకులు జి నటరాజ్, ఓ. నల్లప్ప, బి లక్ష్మీ అధ్యక్షవర్గంతో ప్రారంభ సభ జరిగింది. వి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. మతోన్మాద ఎజెండాతో ముందుకు పోతున్న బిజెపి ప్రభుత్వం దేశాన్ని తిరోగమనంలోకి తీసుకెళుతుందని దుయ్యబట్టారు.

మనువాద ఆజ్ఞలను పాటించే శక్తులు ఈ రోజు రాజ్యాధి కారంలో ఉన్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ నాయకులు దేశాన్ని హిందూదేశంగా వ్యాఖ్యానిస్తూ ఇతర మతస్థుల హక్కులను కారాస్తున్నారని విమర్శించారు. మతం ముసుగులో కులాన్ని ఇరికించి కులాన్ని శాశ్వితంగా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని దుయ్యబట్టారు. యుపి సి.ఎం యోగి వద్దకు దళితులు వెళ్ళితే స్నానం చేసి రమ్మని చెప్పడం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఈ దేశంలో



ఉండటం దురదృష్టకరమన్నారు. గుజరాత్‌ను ఈ దేశానికి మోడల్‌గా మోడీ చూపిస్తున్నారన్నారు. ఆ మోడల్ రాష్ట్రంలోనే దళితులపై అత్యధిక దాడులు, హత్యలు జరిగాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తరువాత దళితుల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని దుయ్యట్టారు. అందరూ సమానమంటూ ఉపన్యాసాలు ఇస్తూనే మరో ప్రక్క దళితులపై దాడులు చేస్తున్నారన్నారు.

దేశంలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసులు 23 శాతం మాత్రమే శిక్షలు పడుతున్నాయన్నారు. కోర్టులు కూడా భూస్వాములకు, పెట్టుబడి దారులకు అనుకూలంగానే వ్యవహరిస్తు న్నాయన్నార. కుల పోరాటాలతో నష్టపోయేది ఎక్కువగా దళితులేనన్నారు. కుల గుర్తింపు వచ్చే కొద్ది కులం కొనసాగుతుందన్నారు. కుల గుర్తింపు కోసం అంబేద్కర్ పోరాడమని చెప్పలేదన్నారు. కుల నిర్మూలన కోసం పోరాడాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. కులానికి పునాది వ్యవస్థల్లోనే ఉందన్నారు. వ్యవస్థ మూలాల్లోకి వెళ్ళి పోరాడాలన్నారు. అపుడే కులనిర్మూలన సాధ్యమవుతుందన్నారు. కులనిర్మూనను సామాజిక కర్తవ్యంగా ముందుకు తీసుకరావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో నేడు రిజర్వేషన్లు సక్రమంగా అమలుకావడంలేదన్నారు. ప్రభుత్వ రంగంలో భర్తీ చేసే ఉద్యోగాలలో కూడా దళితులకు రావడంలేదన్నారు. 2005లో రిజర్వేషన్లు గురించి మాట్లాడవద్దని అందరికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. 12 సంవత్సరాలు అయిందన్నారు. ఇంతవరకు ఆ హామీని అమలు చేయలేదన్నారు. నూతన ఆర్దిక విదానాలు దళితులకు తీవ్రంగా నష్టపరిచాయన్నారు. వామపక్ష ఉద్యమం ఉన్న చోట కులవివక్ష, దాడులు ఉండవన్నారు. దళితుల సమస్యలను పరిష్కరించడంలో కేరళ ముందుఉందని గుర్తుచేశారు. మాట మీద నిలబడని వ్యక్తి మోడీ అన్నారు. నల్లధనం తెస్తామన్నారు. తీసుకరాలేదన్నారు. రెండుకోట్లు మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. అదిలేదన్నారు. ఇలా మోడీ ఇచ్చిన అనేక హామీలు అమలకు నోచుకోలేదన్నారు. చేయని హామీలు అమలు చేస్తున్నారని విమర్శించారు. నోట్లు రద్దు చేసి నల్లధనాన్ని తెల్లదనంగా మార్చారన్నారు. జిఎస్‌టి తీసుకొచ్చి ప్రజలపై బారం మోపారన్నారు. కాంగ్రెసు అదికారంలో ఉన్నపుడు సబ్‌ప్లాన్‌కు 40 వేల కోట్లు కేటాయిస్తే మోడీ వచ్చాక సబ్‌ప్లాన్‌ను తీసేశారని విమర్శించారు. ఈ సమస్యలన్నింటిపై విశాల ఉద్యమాన్ని నిర్మించేలా కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు.

# కుల వ్యవస్థ మూలాలపైనే పోరాటం

'పెట్టుబడిదారీ వ్యవస్థ కులాన్ని అనేక ప్రయోజనాలకు వాడుకుంటోంది. ఈ నేపథ్యంలో అందరూ కలిసికట్టుగా విశాల ప్రాతిపదికన కుల వ్యవస్థ మూలాలపైనే పోరాటం సాగించాలి' అని దళిత్ శోషణ్ ముక్తిమంచ్ జాతీయ నాయకులు వి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. 'కుల వ్యవస్థపై పోరాటానికి జాతీయ స్థాయిలో ఉద్యమం చేపట్టాలి. ఇందుకోసం సామాజిక బాధ్యత కలిగిన సంఘాలను కలుపుకుపోవాలి. ఎవరు కలిసివచ్చినా ఐక్యంగా ముందుకు సాగాలి. ప్రధానంగా మతోన్మాదం, కులమూలాలు, పెట్టుబడిదారీ విధానంపై పోరాటం చేయాలి. ఇపుడు దేశాన్ని పాలించే బిజెపి వెనుక ఆర్ఎస్ఎస్ ఉంది. దీని ప్రధాన ఎజెండా కుల వ్యవస్థను మరింత బలోపేతం చేయడం. మతోన్మాదంతో రాజకీయ లబ్ధి కోసం కేంద్రంలో బిజెపి నిరంతరం పావులు కదుపుతోంది. మతోన్మాదం వైపు దేశాన్ని నడిపించే యత్నంసాగుతోంది. దేశంలో హిందూత్వం తప్ప మరో మతం ఉండదరాదనే ఎజెండాతో ఆర్ఎస్ఎస్ ముందుకు సాగుతోంది అని అన్నారు.

## మతోన్మాదం ఒక అడుగు ముందుకు వేస్తే లౌకికవాదులు వంద అడుగులు ముందుకు వేయాలి

**ఆహ్వానసంఘం అధ్యక్షులు పాటిబండ్ల ఆనందరావు**




మతోన్మాదం ఒక అడుగు ముందుకు వేస్తే లౌకికవాదులు వంద అడుగులు ముందుకు వేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మహాసభల ఆహ్వానసంఘం అధ్యక్షులు, ప్రముఖ రచయిత పాటిబండ్ల ఆనందరావు పిలుపునిచ్చారు. మహాసభలలో అధ్యక్ష ఉపన్యాసం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు మరింత పెరిగాయన్నారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే ఈ దేశాన్ని పూర్తి మనువాద దేశంగా మార్చివేస్తుందన్నారు. కులం మౌళికమైన అంశాలలోకి వెళ్లకుండా కులనిర్మూలన సాధ్యం కాదన్నారు. అస్పృశ్యత రూపాన్ని మార్చుకొని వివక్షత కొనసాగుతుందన్నారు. మతం గాని, ఇతర అన్ని విషయాలలో ప్రజలు మార్చుకునే స్వేచ్ఛ ఉందన్నారు. కాని ఒక్క కులాన్ని మాత్రం మార్చుకోవడానికి అవకాశం లేదన్నారు. కులం ఏనాడైనా అంతమయ్యే అవకాశం ఉందని బరోసా వ్యక్తం చేశారు. బిజెపి వల్ల రాబోయే ప్రమాదాన్ని నివారించడం కోసం అన్ని వర్గాలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.

## దళిత సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా భవిష్యతు కార్యాచరణను రూపొందించుకోవాలి

**కులవివక్ష వ్యతిరేకపోరాటసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పాటూరు రామయ్య**



దళిత సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర మహాసభలలో భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలని కులవివక్ష వ్యతిరేకపోరాటసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పాటూరు రామయ్య పిలుపునిచ్చారు. కెవిపిఎన్ రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచికగా మహాసభల ప్రాంగణంలో కెవిపిఎన్ జెండాను పాటూరు రామయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెవిపిఎస్ ఏర్పాటు చేయకముందు అప్పటి పాలకులు ఈ రాష్ట్రంలో కుల వివక్షతకు లేదని పేర్కొన్నారన్నారు. కెవిపిఎన్ ఏర్పాటు చేసిన అనంతరం రాష్ట్రంలో మూడు నెలలు పాటు కెవిపిఎస్ కార్యకర్తలు సర్వే చేశారన్నారు. ఈ సర్వేలో 56 రకాల కులవివక్షతలు బయటికొచ్చాయన్నారు. సర్వేలో వచ్చిన అంశాలను శాసనసభలో లేవనెత్తి ప్రభుత్వాన్ని నిలదీశామన్నారు. అపుడే జస్టిస్‌పున్నయ్య కమీషన్ ప్రభుత్వం నియమించిందన్నారు. జస్టిస్ పున్నయ్య కమీషన్ కూడా కెవిపిఎన్ పేర్కొన్న వివక్షతలు ఉన్నాయంటూ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందన్నారు. కెవిపిఎస్ ఏర్పడిన తరువాత సాధించిన మొదటి విజయమన్నారు. ఆ పోరాట విజయం స్పూర్తితో కెవిపిఎన్ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తం చేశారన్నారు. అనేక విజయాలు మన సంఘం పోరాడి సాధించనవేనన్నారు. ఈ ఉద్యమం మన రాష్ట్రంలోనే కాదు. దేశవ్యాపితంగా ఉంటే మరింత శక్తి వస్తుందన్నారు. దానికనుగుణంగానే డిఎస్‌యంయంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రాష్ట్ర అనుభవాలను తీసుకొని దేశంలోని మిగితా రాష్టాలలో కూడా ఈ ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరంఉందన్నారు. ఈ నేపధ్యంలో రెండు రోజులు పాటు జరిగే కెవిపిఎన్ రాష్ట్ర మహాసభలలో కార్యాచరణను రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

## చట్టాల అమల్లోను దళితులకు అన్యాయం జరుగుతుంది

**పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేష్**



చట్టాల అమలులోను దళితులకు అన్యాయం జరుగుతుందని పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరు సురేష్ విమర్శించారు. మహాసభలో పాల్గొన్న సురేష్ సౌహార్ధ సందేశమిచ్చారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 70 సంవత్సరాలు దాటినా దళితుల హక్కులను కాలరాస్తూనే ఉన్నారన్నారు. దళితుల హక్కుల రక్షణ కోసం అనేక చట్టాలు ఏర్పడిన అవి అమలు జరగడంలేదన్నారు. రాజ్యాంగంలో వివక్షతను నిషేదిస్తూ 17వ ఆర్టికల్ ఉన్నా అది సక్రమంగా అమలు కావడంలేదన్నారు. దళితుల హక్కులను కాపాడటం కోసం ఐక్యంగా పోరాడదామని పిలుపునిచ్చారు. చట్టాలపై అవగాహన కల్పించేందుకు మా సహకారం ఉంటుందన్నారు.

## సామాజిక సమస్యలపై కెవిపిఎస్, సిఐటియు ఐక్యంగా ఉద్యమించాలని

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు**




రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై కెవిపిఎస్, సిఐటియు ఐక్యంగా ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపు నిచ్చారు. కెవిపిఎస్ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న ఉమామహేశ్వరరావు సౌహార్ధ సందేశాన్ని ఇచ్చారు.

నేటికీ దళితులు కులవివక్ష ఎదుర్కొంటున్నారన్నారు. సామాజికంగా దళితులు అణిచివేతకు గురవుతున్నారన్నారు. మున్సిపాలిటీ, పంచాయతీ, అంగన్‌వాడీ ఇలా అన్ని రంగాలలోనూ దళితులు ఉన్నారన్నారు. దళిత కార్మికులు పనిచేసే చోట వివక్షతను ఎదుర్కొంటున్నారన్నారు. దళితులు కూడా మనుషులే, వారికి ఆత్మగౌరవం ఉంటుందనే ఆలోచన పెత్తందారులు, పాలకవర్గాలలో కలగడం లేదని దుయ్యబట్టారు. సామాజిక తరగతులకు న్యాయం జరగకుండా చేసే విధానాలను పాలకులు కొనసాగుస్తున్నారని దుయ్యబట్టారు. సిఐటియు కూడా దళిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తుందని పేర్కొన్నారు. కెవిపిఎస్, సిఐటియు ఐక్యంగా ఉద్యమించాలి



## ఐక్యఉద్యమాలు నిర్మించాలి

**డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బారావు**

కుల నిర్మూలనకు ఐక్యఉద్యమాలు నిర్మించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలలో సుబ్బారావు సౌహార్ధ సందేశాన్ని ఇచ్చారు. కెవిపిఎస్ డిహెచ్‌పిఎస్ ఐక్యతతో ఉద్యమాలు చేస్తే మంచి ఫలితాలు సాదిస్తామని తెలిపారు. దళితుల సామాజిక అభివృద్ధిలో ఎలాంటి మార్పు లేదన్నారు. అంబేద్కర్ ఆశించిన సామాజిక రాజకీయలక్ష్యం చాలా దూరంలో ఉందన్నారు. దీని సాధన కోసం కృషి చేయాలన్నారు.

## కెవిపిఎస్ జెండావిష్కరణ, అమరవీరులకు జోహార్లు



కెవిపిఎస్ రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచికగా కెవిపిఎస్ జెండాను మహాసభల ప్రాంగణంలో కెవిపిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పాటూరు రామయ్య ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నాయకులు పూలు చల్లి జోహార్లు అర్పించారు. ప్రజానాట్యమండలి కళాకారులు అమరవీరులపై గీతాన్ని ఆలపిస్తుండగానే హాజరైన ప్రతినిధులు అమరవీరులకు పూలు జల్లి జోహార్లు అర్పించారు. రెండు రోజులు మహాసభల్లో గీతాలు ఆలపించారు.

# సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం

**– దళితుల అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేయడం లేదు**

**– ఓట్ల కోసమే సిఎం చంద్రబాబు దళితుల జపం చేస్తున్నారు**

**– కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దడాల సుబ్బారావు విమర్శ**




రాష్ట్రంలో దళితుల అణిచివేత, కుల వివక్షత జరిగిన చోట ప్రతిఘటన ఉద్య మాలను సమరశీలంగా నిర్వహించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు దడాల సుబ్బారావు పిలుపు నిచ్చారు.

దేశం లోనూ, రాష్ట్రంలోనూ రోజురోజుకూ దళితులపై దాడులు పెరుగుతున్నా యన్నారు. అణగారిన వర్గాలపై జరుగు తున్న అరాచ కాలు, వివక్షత నుండి విముక్తి పొందేలా ఉ ద్యమాలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టం నిధులు దళితుల సంక్షేమం కోసం గాని, అభివృద్ధికి గాని ప్రభుత్వాలు ఖర్చు చేయడంలేదని విమర్శించారు.

దళిత ఎమ్మెల్యేలు ఉన్నచోట కూడా సబ్‌ప్లాన్ నిధులను ఖర్చుచేయ నీయకుండా పక్కదారి పట్టిస్తున్నారని దుయ్య బట్టారు. సుదీర్ఘంగా పోరాడి సాధించుకున్న సబ్‌ప్లాన్ చట్టాన్ని టిడిపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగిందన్నారు. సబ్‌ప్లాన్ నిధులు అవినీతి పరుల చేతుల్లోకి కూడా పోతున్నాయని విమర్శించారు. చంద్రబాబు దళిత ఉద్యో గులను సెక్రటేరియట్‌లో ఉండనీయడం లేదని విమర్శించారు.

చంద్రబాబు ఎవ్వరైనా దళిత కుటుంబంలో పుడతారా.. అని వ్యాఖ్యా నించిన సంద ర్భంలో టిడిపిలో ఉన్న ఒక్క దళిత నేత కూడా స్పందించలేదని దుయ్యబట్టారు. ఈ వ్యాఖ్యలను, దళితుల పట్ల చంద్రబాబు వ్యవహరించే తీరును చూస్తే కేవలం ఓట్ల కోసమే దళిత జపం చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ ఆశించిన విధంగా ఈ రోజు దేశంలో పరిస్థితులు లేవన్నారు. హిందూ మత తత్వాన్ని, మనుధర్మశాస్త్రాన్ని కూకటివేళ్ళ తో పెకిలించనపుడే కుల నిర్మూలన జరుగుతుందని అంబేద్కర్ ఆనాడే చెప్పారని గుర్తుచేశారు. అపర అంబేద్కర్ వారసులం అనే చెప్పుకునే కొందరు నేతలు మోడీ వద్ద జపం చేస్తున్నారన్నారు. కులవివక్షతపై కెవిపిఎస్ నాయకులు సమరశీలంగా పోరాడాలన్నారు.

---

## ప్రతిఘటన ఉద్యమాలు ప్రారంభించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు




వివక్షత, అణిచివేత ఉన్న చోట నుండే ప్రతిఘటన ఉద్యమాలు ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు ముగింపు సభలో పిలుపు నిచ్చారు. కెవిపిఎస్ కార్యకర్తలు గ్రామాలలో జరుగుతున్న వివక్షతలపై సమగ్రంగా అధ్యయనం చేయాలన్నారు.

అనేక రూపాలలో దళితులపై అణిచివేత, వివక్షతలు జరుగుతున్నాయన్నారు. వీటిపై ఎప్పటికప్పుడు స్పందించి ప్రతిఘటన ఉద్యమాలు చేయాలన్నారు. ఆ ప్రాంత దళితులకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. దళితులలో ఈ వివక్షతలపై చైతన్యాన్ని పెంచేలా కెవిపిఎస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పరస్పర సహకారంతో ఉద్యమాలు

## కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలా బాబు

దళితులపై జరుగుతున్న ఆర్థిక దోపిడీకి, సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా తెలుగు రాష్ట్రాలలో పోరాడాలని కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలా బాబు పిలుపు నిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్కైలాప్ మాట్లాడుతూ, ప్రపంచంలో ఇతర దేశాలలో పేదలకు లేని బాధలు మన దేశంలో ఉన్నాయన్నారు. మన దేశంలో మొదటి వచ్చే మాట మీది ఏ కులం. ఈ కులం అనే మాటతోనే దళితులకు సమస్యలు వస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడున్నరేళ్ల అయిందన్నారు. బంగారు తెలంగాణ చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన కెసిఆర్ దళితుల సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. ఈ మూడున్న రేళ్లలో 14 దుర అహంకార హత్యలు జరిగాయన్నారు. 2011లో 1104 సంఘటనలు జరిగితే ప్రస్తుతం 1904కు చేరిందన్నారు. రెండు రాష్ట్రాలలో జరిగే దాడులపై పరస్పర సహకారంతో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. దేశవ్యాపితంగా ఈ ఉద్యమాలను విస్తరించేలా కార్యచరణను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.



## దళిత మహిళలపైనే దాడులు ఎక్కువ : ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి



మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో, రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగాయని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి పేర్కొన్నారు. అందులోనూ ప్రత్యేకించి దళిత మహిళలపై దాడులు పెరిగాయన్నారు. కెవిపిఎస్ రాష్ట్రమహాసభలలో పాల్గొన్న ఆమె సౌహార్ద సందేశాన్ని ఇచ్చారు. పెత్తందారులు దళిత మహిళలపై ఎన్నో అరాచకాలకు పాల్పడుతున్నారని దయ్యబట్టారు. ఈ దాడులను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కేవలం దాడులే కాదు అనేక రకాల సమస్యలను దళిత, గిరిజన మహిళలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తామని చెబుతున్న ప్రభుత్వాలు ఆచరణలో నామమాత్రపు చర్యలే తీసుకుంటున్నారని విమర్శించారు. దళిత మహిళలపై జరిగే దాడులపై, వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో కెవిపిఎస్, ఐద్వా కలిసి ఐక్యంగా పోరాటాలు చేద్దామని పిలుపునిచ్చారు.

గత మహాసభ అనంతరం మరణించిన ప్రముఖులకు సంతాప తీర్మానాన్ని కెవిపిఎస్ ప్రకాశం జిల్లా కార్యదర్శి బి రఘురామ్ ప్రవేశపెట్టారు.






దళిత సామాజిక అభ్యుదయ గీతాలను ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

**కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రెండు రోజులు జరిగిన రాష్ట్ర మహాసభల అనంతరం 34 మంది నూతన కార్యవర్గం 12 మంది కార్యదర్శి వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.**

## కార్యదర్శి వర్గం




| | |
|---|---|
| 1. కొత్తపల్లి సుబ్రమణ్యం | అధ్యక్షులు |
| 2. దడాల సుబ్బారావు | ఉపాధ్యక్షులు |
| 3. యం.సుబ్బన్న | " |
| 4. ఓ.నల్లప్ప | " |
| 5. జి.నటరాజ్ | " |
| 6. టి.కృష్ణమోహన్ | " |
| 7. అంద్ర మాల్యాద్రి | ప్రధాన కార్యదర్శి |
| 8. బి.రఘురామ్ | సహాయకార్యదర్శి |
| 9. పిల్లి.రామకృష్ణ | " |
| 10. దాసరి సాల్మన్‌రాజు | " |
| 11. యం.డి.ఆనంద్‌బాబు | " |
| 12. మారెళ్ళ శ్రీనివాసరావు | " |

## కార్యవర్గం

| | |
|---|---|
| 1. డి.గణేష్ | శ్రీకాకుళం |
| 2. ఆర్.ఆనంద్ | విజనయనగరం |
| 3. ఆర్.పి.రాజు | విశాఖ అర్బన్ |
| 4. టి.చిరంజీవి | " |
| 5. రేవు అప్పలస్వామి | కాకినాడ |
| 6. జలిమిరూపస్‌రావు | రాజమండ్రి |
| 7. దిగుపాటి రాజగోపాల్ | పశ్చిమగోదావరి |
| 8. జి. ఫ్రాన్సిస్ | " |
| 9. యం.కుటుంబరావు | కృష్ణా |
| 10. జి.క్రాంతికుమార్ | డప్పుకళాకారుల సంఘం |
| 11. సి.హెచ్ నాగమల్లేశ్వరరావు | గుంటూరు |
| 12. బి. సబిత | " |
| 13. అట్లూరి రాఘవులు | ప్రకాశం |
| 14. జవ్వాజి. రాజు | " |
| 15. ఆలూరి తిరిపాలు | నెల్లూరు |
| 16. గోళ్ళ దయాకర్ | " |
| 17. టి. సురేంద్రన్ | చిత్తూరు |
| 18. వి. సుభాషిణి | " |
| 19. టిప్పెరపాటి సునీల్ | కడప |
| 20. జి.వీరన్న | " |
| 21. యన్.దేవసహాయం | కర్నూలు |
| 22. జి.రంగమ్మ | " |



కె. సుబ్రహ్మణ్యం
రాష్ట్ర అధ్యక్షులు



ఎ. మాల్యాద్రి
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



# కెవిపిఎస్ రాష్ట్ర 3వ మహాసభలు, డి.ఎస్.ఎం.ఎం. జాతీయ సదస్సు దృశ్యమాలిక






















# ఉద్యమ దృశ్యమాలిక


అగ్ర కులాల భూముల వలే దళితులు సాగు చేసుకుంటున్న
లంక, అసైన్డ్ భూములకు సమాన ప్యాకేజీ ఇవ్వాలి...
ఇళ్ళ ప్లాట్లు అందరితో సమానంగా ఇవ్వాలి...
కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(KVPS)


వివస్త్రకు గురైన దళిత మహిళకు కావలిసింది
లక్ష కాదు... బాబూ...అదుర్మారానికి పాల్పడిన
అగ్రకుల దురహంకారులకు
శిక్ష
KVPS




సాంప్రదాయం పేరుతో సామాజిక దాడి..
అగ్రకుల మతోన్మాద చర్యలను ఖండించండి..
కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (KVPS)


POLICE SUB CONTROL
వేముల రోహిత్ మరణంపై
రూపన్ వాలా కమీషన్







# 2013 భూసేకరణ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

## చట్ట సవరణను గౌరవ రాష్ట్రపతిగారు ఆమోదించరాదు

స్వచ్ఛంద భూ సేకరణ చట్టం ముసుగులో 2013 భూ సేకరణ చట్టాన్కి తూట్లు పొడుస్తూ నవంబర్ 29న తెలుగుదేశం ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లును ప్రవేశపెట్టి ఏకపక్షంగా ఆమోదింపచేసుకొని రాష్ట్రపతి ఆవెూదానికి పంపింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని అదేవిధంగా గౌరవ రాష్ట్రపతిగారు ఈ బిల్లును తిరస్కరించాలని రాష్ట్ర భూహక్కుల పరిరక్షణ పోరాట కమిటి విజ్ఞప్తి చేస్తుంది.

2013 భూసేకరణ చట్టంలో సామాజిక ప్రభావ మదింపు, గ్రామసభ నిర్వహణ, రైతాంగం ఆమోదం, భూమిమీద ఆధారపడిన వారికి నష్టపరిహారంతో పాటు పునరావాసం, పునర్నిర్మాణం కల్పించడం ఈ చట్టంలో గుండెకాయ లాంటి అంశాలు. తెలుగుదేశం ప్రభుత్వం ఈ అంశాలన్నింటికి ఎగనామం పెట్టి రైతుల నుండి భలవంతంగా భూములు లాక్కోవడాన్కి, భూమిమీద ఆధారపడి బతుకుతున్న పేదలకు పరిహారం ఎగ్గొటే పద్దతిలో చట్టాన్కి తూట్లు పొడిచింది. ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే 2013 చట్టం యొక్క స్ఫూర్తే పూర్తిగ దెబ్బతిని తిరిగి బ్రిటిష్‌వాడు చేసిన భూసేకరణ పద్దతే కొనసాగుతుంది. భూమిని సేకరించాలంటే ప్రాథమికంగా నోటిఫికేషన్ జారీ, గ్రామసభ నిర్వహణ, బాధిత కుటుంబాల రాతపూర్వక హామీ వంటి అనేక అంశాలను 2013 చట్టంలో వివరంగా పేర్కొంది. ఇలాంటి వాటన్నింటిని ఈ ప్రభుత్వం తుంగలో దొక్కి సర్వాధికారాలను జిల్లా కలెక్టర్లకు కట్టబెట్టింది. తన సమక్షంలో హాజరైన వ్యక్తులందరూ అంగీకరించారని కలెక్టర్ సంతృప్తి చెందినట్టయితే ఎటువంటి విచారణ జరపకుండానే అవార్డు జారీ చేస్తారని సెక్షన్ 23(ఎ)గా ఈ బిల్లులో చేర్చారు. కలెక్టర్ సంతృప్తి చెందితే చాలు. ఎక్కడ, ఎంతైనా, ఎవరిదైనా భూమిని లాకుంటారు. ఇలా స్వచ్ఛంద భూసేకరణ పేరు చెప్పి బలవంతపు భూసేకరణ చేస్తారు.

**2013 చట్టం గుండెకు చిల్లు:-** సామాజిక ప్రభావ మదింపు నివేదిక, దాని ప్రాతిపదికగా గ్రామసభ నిర్వహణ, అందులో ప్రయివేటు వారికిస్తే 80శాతం, ప్రభుత్వం పేరిట వుండే పిపిపి ప్రాజెక్టుకైతే 70శాతం ప్రభావిత కుటుంబాలవారి రాతపూర్వక ఆమోదం ఉండాలి. భూసేకరణ మూలంగా జరిగే లాభనష్టాలను, భవిష్యత్తులో సంభవించే పరిణామాలను వివరించడంతోపాటు ప్రభావిత కుటుంబాలకు పునరావాస, పునర్నిర్మాణం ఎలా కల్పించేది సామాజిక ప్రభావ మదింపు నివేదికలో వివరిస్తారు. తద్వారా ప్రజలకు నిజానిజాలు అర్థం అవుతాయి. ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించడానికి గ్రామసభ కీలకంగా ఉపయోగపడుతుంది. అలాగే రాతపూర్వక సమ్మతి పొందాలనడం ప్రజాస్వామిక ప్రక్రియలో ఉన్నతమైన రూపం. రాష్ట్ర ప్రభుత్వం వీటన్నింటికీ చరమగీతం పాడింది. పార్లమెంట్ ఆవెూదించిన చట్టాన్ని ఉల్లంఘించడమే గాక ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే!.

ప్రభుత్వం నిర్దేశించిన విస్తీర్ణానికి పైబడి భూమిని ప్రయివేటు వ్యక్తులు కొనుగోలు చేస్తే ప్రభావితమయ్యే కుటుంబాల వారికి చట్ట ప్రకారం పునరావాస, పునర్నిర్మాణ సౌకర్యాలు కల్పించాలని 2013 చట్టంలోని 2(2)(3)(ఎ), 46 సెక్షన్లు నిర్దేశిస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో అయితే 50 ఎకరాలు, గ్రామీణ ప్రాంతంలో 100 ఎకరాలు పరిమితిని విధించింది. అంటే ఎవరైనా ప్రయివేటు వ్యక్తులు పైన పేర్కొన్న పరిమితిని దాటి భూమిని సంబంధిత రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తే ఆ యజమానికి డబ్బు చెల్లించడమేగాక ఆ భూమిపై ఆధారపడి జీవించే వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు ఇతర పేదలకు పునరావాస, పునర్నిర్మాణ సౌకర్యాలను కూడా కల్పించాలని చట్టం స్పష్టంగా పేర్కొంది. దీనిని పటిష్టంగ అమలు చేయాల్సిన ప్రభుత్వమే తిరస్కరిస్తూ సవరణ తీసుకురావడం అమానుషం.

**పునరావాస, పునర్నిర్మాణాన్ని ఎగ్గొట్టడానికే:-** భూసేకరణ సందర్భంలో సంబంధిత భూమి యజమానికి నష్టపరిహారం చెల్లించడం మాత్రమేగాక దానిపై ఆధారపడిన కుటుంబాలకు నష్టపరిహారం, పునరావాసం. పునర్నిర్మాణం కల్పించడం 2013 చట్టంలోని ప్రధానాంశం. పునరావాస, పునర్నిర్మాణ సౌకర్యాలు కల్పించడానికి బదులు ఏకమొత్తంగా కొంత డబ్బును చెల్లిస్తే సరిపోతుందని కొత్తగా 31ఎ సెక్షన్‌ను చేర్చి రాష్ట్ర ప్రభుత్వం వాటన్నింటినీ ప్రభావశూన్యం చేసింది. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చే చట్టంలో ఏకమొత్తంగా కొంత డబ్బు అని పేర్కొన్నందున నిర్వాసితులకు మొండి చెయ్యే మిగులుతుంది. ప్రస్తుతం ఇంతపగడ్బందిగా ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో కోర్టులు చుట్టూతిరుగుతున్నాము. రేపు చట్టసవరణ ఆమోదం జరిగితే నిర్వాసితులు రోడ్డున పడాల్సిందే. 2017 నవంబరు ఆఖరులో సవరణ చేస్తే 2014 జనవరి నుండే అమలులోకి వస్తుందనడం చాలా దుర్మార్గమైంది. ఎందుకంటే ఇప్పటికే 600పైగా కేంద్రాలలో భూములు తీసుకొని ప్రభుత్వం పరిహారం ఇవ్వనందుకు కోర్టుల్లో కేసులునడుస్తున్నాయి. రేపు ఈ సవరణ ఆమోదం జరిగితే లక్షలాది మంది నిర్వాసితుల హక్కులను కాలరాయొచ్చు. చంద్రబాబు యొక్క దుర్మార్గం ఏపాటిదో దీనిని బట్టి విధేతమవుతుంది.

తరతరాలుగా భూమిని నమ్ముకొని బ్రతుకుతున్న రైతులు, కౌలుదార్లు, వ్యవసాయ కార్మికులు వృత్తిదార్లు, దళిత, గిరిజనుల పొట్టకొట్టి, నేలతల్లిని సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ కుట్రను ప్రజలు త్రిప్పికొట్టాలి. భూ సేకరణ బాధిత ప్రజానీకానికి అండగా ప్రజాస్వామిక వాదులు నిలవాలి. రాష్ట్ర ప్రజలకు హానికరంగానూ, కేంద్ర చట్టం స్ఫూర్తికి వ్యతిరేకంగాను వున్న ఈ సవరణ బిల్లును రాష్ట్రపతి ఆవెూదించరాదని భూహక్కుల పరిరక్షణ పోరాట కమిటి విజ్ఞప్తి చేస్తుంది.

**– వి. వెంకటేశ్వర్లు**

# భారత భూమిలో గోవు స్థానం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమూ, అనేక బిజెపి రాష్ట్ర ప్రభుత్వాలూ గోవధను నిషేధించాయి. దానిని అమలు పరిచే నెపంతో సంఘ పరివార్ శక్తులు, గోవుల రవాణాదార్ల మీదా, గోమాంసం నిల్వ వుంచుకున్నారనే పేరుతో కొందరు అమాయకుల మీదా దాడి చేస్తున్నారు. వారి చర్యల వలన కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో, మరీ ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో అనేక తీవ్ర సమస్యలు తలెత్తాయి. గోవు పవిత్రత మీద చర్చ మొదలైంది. ఆ సమస్యల తీవ్రతను గూర్చి, అనాది నుండి భారత భూమిలో గోవు స్థానాన్ని గూర్చి చర్చించడమే ఈ వ్యాసం ఉద్దేశం.

గోవధను నిషేధించిన రాష్ట్రాలలో ఏం జరుగుతోంది? వట్టిపోయిన ఆవులు, సేద్యానికి పనికిరాని ఎద్దులను కూడా వధించడానికి పంపడం నేరంగా మారింది. వాటిని మేపడానికి ఒక్కొక్క పశువుకూ నెలకు రూ.1950 అవుతుందని లక్నోలోని 'కన్హాఉపవన్' గో సంరక్షణ కేంద్రం అంచనా వేసింది.

ఇది ఆసియాలోకెల్లా అతి పెద్ద వీధి గోవుల సంరక్షణ కేంద్రం. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రైతుల ఆదాయం నెలకు సుమారు రూ. 6,500. వారు ఒట్టిపోయిన ఒక్కో గొడ్డునూ దాదాపు రూ.2000 పెట్టి పోషించగలరా. అందువలన వేలాది మంది రైతులు, వేలకొలది ఆవులను వీధుల్లోకి తోలివేస్తున్నారు.

అవి గుంపులుగా తిరుగుతూ పంటపొలాల మీద పడి మేత మేస్తున్నాయి. అందువలన కోట్లాది రూపాయల పంట నష్టం జరుగుతోంది. మరికొందరు రైతులు రాత్రి వేళల్లో గోవులను తీసుకువచ్చి వన్య మృగ సంరక్షణ కేంద్రాలలో వదిలి వెళ్తున్నారు. వేల సంఖ్యలో ఉన్న ఆ గోవుల వలన ఆ కేంద్రాలలో పర్యావరణ సమతుల్యత దెబ్బతిని, తీవ్ర పరిణామాలు సంభవిస్తాయని లక్నో యూనివర్శిటీలో జంతు శాస్త్ర ప్రొఫెసర్ సుధీర్ కుమార్ పన్వర్ చెబుతున్నారు. రోడ్ల మీద, తిరుగుతున్న గోవుల గుంపుల కారణంగా ట్రాఫిక్ జామ్‌లూ, రోడ్డు ప్రమాదాలూ సామాన్య విషయాలై పోయాయి. గోవధ నిషేధం వలన దేశానికి మరో తీవ్రమైన ఎదురు దెబ్బ చెప్పుల పరిశ్రమకు తగిలింది. దీనివలన బాధితులు ప్రధానంగా దళితులు. చెప్పుల పరిశ్రమకు తోళ్లు అందక, అమెరికా నుంచి తోళ్లను దిగుమతి చేసుకోవడం మొదలైంది. పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందంటే, అమెరికా తోళ్ల పరిశ్రమ మొత్తం భారతీయ తోళ్ల పరిశ్రమనే త్వరలో స్వాధీనం చేసుకోవచ్చుననే భయాం దోళనలను 'కోల్‌కొతా తోళ్ల శుద్ధి కార్మికుల అసోసియేషన్' వెలిబుచ్చింది. ఇవి గోవధ నిషేధం వలన ఎదురౌతున్న తీవ్ర సమస్యలు.

ఇక గోవు పవిత్రతకు సంబంధించిన చర్చలోకి వెళ్దాం. హరప్పా నాగరికత కాలం నుండీ హిందువులకు గోవు పవిత్రమైన జంతువేనా? కాదు. దాదాపు ఇటీవల వరకు హిందువులకు గోవు పవిత్రమైన జంతువు కాదు. ఆనాటి నుండి ఇటీవల కాలం వరకు హిందువుల దృష్టిలో గోవు స్థానాన్ని పరిశీలిద్దాం.

క్రీ.పూ 3000 నుండి క్రీ.పూ 1750 వరకు విలసిల్లిన హరప్పా నాగరికత కాలంలో గోమాంస భక్షణ ఉండేదని తవ్వకాలంలో లభించిన ఆధారాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. 'అత్రంజి ఖేరా (నేటి ఎటావా జిల్లా)లో లభించిన ఎముకలలో 60 శాతానికి పైగా ఆవులవే. వీటిపై గంట్లు వున్నాయి. (గోవు పవిత్రత ఓ కట్టు కథ, రచన- డిఎన్ ఝా, పేజి - 36)

క్రీ.పూ 1750 నుండి క్రీ.పూ 600 వరకు చరిత్రకారులు వేద కాలంగా పరిగణిస్తున్నారు. వేద రుషులు యజ్ఞాలలో గోవులను బలి ఇచ్చేవారనీ, గోమాంస భక్షణ చేసేవారనీ అనేక వేద మంత్రాలు నిరూపిస్తున్నాయి. వాటిలో రెండు, మూడు పరిశీలిద్దాం...

రుగ్వేదం, 1వ మండలం, 161 వ సూక్తం, 10వ మంత్రం: రుభువులలో ఒకడు కోసిన ఆవు నెత్తురును పాత్రలో పడుతున్నాడు. ఇంకొకడు కత్తితో కండల్ని ముక్క ముక్కల కింద నరికి పోగులు పెడుతున్నాడు. మరొకడు దాని పొట్టలోని మల మూత్ర భాగాల్ని వేరు చేస్తున్నాడు.

రుగ్వేదం, 1౦7౦6: 'విపర్యశశ చకర్త గామి వాస్ని'

అంటే ఈ కత్తి ఆవును కణుపు కణుపునా కోయుగాక.

రుగ్వేదం, 108614

'నా కొరకు ఇంద్రాణి యాజ్ఞీ కులను ప్రోత్సహించినది. వారు 15,

20 ఆబోతులను వండినారు. వానిని తిందును'.

శుక్ల యజుర్వేదం, 13వ అధ్యాయం, 43వ మంత్రం.

'గో శిర ఆగ్నేయ్యాముపథాతి' అంటే ఆగ్నేయమున గో శిరము నుంచవలెను'

క్రీ.పూ 600 తర్వాత కాలం ఉపనిషత్తులు, బ్రాహ్మణాల కాలం. ఆ కాలంలో కూడా గోవధ, గోభక్షణ ఈ రెండూ రుషులకు సామాన్య విషయాలే. ఉదాహరణకు తైత్తిరీయ బ్రాహ్మణం, 3:982-3 ఇలా వుంది. 'గామా లభతే(2), యజ్ఞోవైగ్నౌ యజ్ఞమేవాలభతే, అధో అన్నం వైగ్నౌ, అన్నమేవా వరున్థే' అంటే అతను (అధ్వర్యుడు) ఆవును గట్టిగా పట్టుకుంటాడు. ఆ ఆవును బలి యిస్తారు. ఆ రకంగా బలిని అతను (బలి ఇచ్చినవాడు) పొందుతాడు. అంతేకాక ఆ ఆవు ఆహారవే అవుతుంది'.

మరో ఉదాహరణ 'ఆవు ఎద్దుకు చెందిన లేత మాంసం దొరికినంత కాలం తింటూనే వుంటాన'ని యజ్ఞవల్క్య మహర్షి శతపద బ్రాహ్మణంలో అంటాడు. 'తస్మాద్ధేన్వణడు హోర్నాశ్ని యాత్, తదుహోవాచ/యాజ్ఞ వల్క్యహ్ణా అశ్నామియేవాహం మాంసలమ్/ చేద్భవతితి (శత పద బ్రాహ్మణం 3.12.21). ఐతరేయ బ్రాహ్మణం కూడా ఇలా పేర్కొంటుంది. 'తద్ యద్వై వాదో మనుష్య రాజ ఆగతేన్యాస్మిన్ వార్హతి ఉక్షాణాం/వా వెహాతం వాక్షదంతే' (ఐతరేయ బ్రాహ్మణం 3.4) అంటే 'అతి థులుగా రాజు లేదా గౌరవార్హుడైన వ్యక్తి వస్తే జనులు ఎద్దు లేదా ఆవును వధిస్తారు' అని అర్థం.

ఈ అంశాన్నే మహాకవి భవభూతి తన ఉత్తర రామ చరిత్రలో నాట కీయంగా వర్ణిస్తాడు. ఈ నాటకంలోని నాలుగో అంకం, మిశ్ర విష్కంభంలో ఇద్దరు శిష్యుల సంభాషణ ఇలా సాగుతుంది.

మొదటి శిష్యుడు: మిత్రమా! ఈ రోజు అతిథులు రావడం చేత వాల్మీకి మునీంద్రుని ఆశ్రమం ఎలాంటి కమ్మటి వాసనలు ఘుమఘుమలు వస్తున్నదో చూశావా?

రెండవ శిష్యుడు: అవును ఆడాళ్ళని వెంటేసుకొచ్చిన ఈ అతిథి గారెవరు?

మొదటి శిష్యుడు: వశిష్టులవారు.

రెండవ శిష్యుడు: హోహో! ఆయన వచ్చాడో లేదో ఆ పుల్లావును అమాంతం కోశేశారు.

మొదటి శిష్యుడు: అలా అనకూడదు. పెద్దలు వస్తే మధుపర్కం సమర్పించాలనీ, దానిలో తప్పకుండా ఆవు పెయ్యని గానీ, కోడె దూడను గానీ కోసి పెట్టాలని ఆపస్తంబ మునీంద్రులు ధర్మశాస్త్రాల్లో స్పష్టంగా రాశారుగా?

రెండవ శిష్యుడు: ఆ!

(భవభూతి ఉత్తర రామ చరిత్ర నాటకానికి మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారి తెలుగు అనువాదం)

హిందువుల వర్ణాశ్రమ ధర్మాలూ, ఆచార వ్యవహారాలను నిర్దేశించిన స్మృతులలో మనుస్మృతి అగ్రగణ్యమైంది. దానిలో మనువు మధుపర్కం, శ్రాద్ధకర్మల వంటి సందర్భాలలో ఆవును తినడానికి అనుమతించాడనీ, ఇది వైదిక, వైదికానంతర ఆచారమనీ మనుస్మృతి 5:27కు వ్యాఖ్య చేస్తూ మేధాతిథి అన్నాడు. 'గోవ్యజ మాంస మప్రోక్షితమ్ భక్షయేదిత్య నేనైతదను పాకృతానామే వా సద్రూపమనూద్యతే' (మేధాతిథి వ్యాఖ్య)

అంతేకాదు, మనువుగానీ, యజ్ఞవల్క్యుడుగానీ ఆవు నోరు అశు ద్ధమైనదని పేర్కొన్నారు.

'ఆవు వాసన చూసిన ఆహారాన్ని గోయి తీసి పూడ్చి పెట్టాలని మనువు చెప్పాడు (మనుస్మృతి 5.125)

'మేకలు, గుర్రాల నోళ్లు శుద్ధమైనవే కాని ఆవు నోరు, మానవ మలం శు ద్ధమైనవి కావు' అని యజ్ఞవల్క్యుడు పేర్కొన్నాడు. ( యజ్ఞ వల్క్య స్మృతి 1.194)

మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, సంఘ పరివార్‌కు చెందిన సిద్ధాంతవేత్త కె ఆర్ మల్కానీ ఆర్ఎస్సెస్ పత్రిక 'ఆర్గనైజర్'లో 1966 నవంబరు 11 నాటి పత్రికా సంపాదకీయంలో 'సహజ మరణం పొందిన ఆవు మాంసాన్ని తినవచ్చున'ని రాశారు.

అందువల్ల ప్రాచీన శ్రుతి, స్మృతులు గోమాంస భక్షణను ఆమోదించాయని రుజువవుతోంది. సంఘ పరివార్ సిద్ధాంతవేత్తలు సహజ మరణం పొందిన గోవు మాంసాన్ని భక్షణకు అంగీకరించారు. కాబట్టి సంఘ పరివార్ గోవధ నిషేధ కార్యాచరణ అంతా ముస్లింలు, దళితులపై ఉన్న తీవ్ర వ్యతిరేకత కారణంగానేననీ, వారికి హిందూ శ్రుతులు, స్మృతులు, పురాణాలపై ఇసుమంత కూడా గౌరవం లేదనీ అర్థం కావడం లేదా? ఈ విషయాన్ని దేశభక్తులైన వారు గ్రహిస్తారని ఆశిస్తున్నాను.

**– విశ్వం**

# సామాజిక సమస్యలు సైద్ధాంతిక స్పష్టత

- ఎస్. వీరయ్య

తరతరాలుగా అంటరానితనాన్నీ, అవ మానాలనూ భరిస్తూ పుట్టెడు దు:ఖంతో ఆత్మాభి మానాన్ని చంపుకుని బతుకుతున్నవారు కొత్త చైతన్యంతో ప్రశ్నిస్తున్నారు. తలెత్తుకుని నిలబడే ప్రయత్నం చేస్తున్నారు. కులవివక్షకూ, ఆధి పత్యానికీ వ్యతిరేకంగా వస్తున్న ఈ చైతన్యాన్ని ప్రోత్సహించాలి. పోరాట దిశలో నడిపించాలి. ఈ పోరాటానికి శ్రామికులు సంపూర? మద్దతు నివ్వాలి. అండగా నిలబడాలి. కార్మికవర్గం ఒకడుగు ముందుకేసి అగ్రభాగాన నిలబడాలి. రాజకీయ రంగంలో కమ్యూనిస్టులు ఇందు కోసం అంకితభావంతో కృషి చెయ్యాలి. ఇక్కడ ఊగిసలాటకు తావు లేదు. ఈ పోరాటక్రమం లోనే రిజర్వేషన్లు, గుర్తింపు, ఆత్మగౌరవం, జనా భాకు తగిన వాటా నినాదం కూడా ముందు కొస్తున్నది. రెండూ న్యాయమైనవే.

అందరికీ ప్రయోజనం చేకూర్చే నినాదాలకు కమ్యూని స్టులు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. ఎందుకంటే అవి అట్టడు గున దుర్భర జీవితాలు అనుభవి స్తున్న బడుగు బలహీన వర్గాలను తట్టి లేపు తాయి. రిజర్వేషన్లు పరిమితంగానే అయినప్ప టికీ ఉపయోగమే. ఆయా సామాజిక తరగతుల నుండి రిజర్వే షన్లతో లాభం పొందినవారు అట్టడుగు వర్గాల ప్రయోజనాల కోసం అంకిత భావంతో కృషి చేయాలని కమ్యూనిస్టులు కోరతారు. రిజర్వేషన్ల ద్వారా ఆయా సామాజిక తరగతుల నుండి పెద్ద సంఖ్యలో మధ్యతరగతి ఉద్యోగులు, మేధావులు అభివృద్ధి చెందారు. సహజంగానే ఇప్పుడు ఆత్మగౌరవం సమస్య కూడా ముందు కొచ్చింది. ఆత్మగౌరవం కోసం రాజీలేకుండా పోరాడాలి. సమాజంలో ఒకవైపు దళితులు, గిరిజనులు, వెనకబడిన తరగతులు అత్యధి కులు చదువురాని వారుగానూ, నిరుద్యోగులుగానూ, నిరుపేద కూలీలు, కార్మికులు గానూ ఈతి బాధలను అనుభవిస్తుండగా, ఆయా తరగతులలోని ఆ కొద్దిమందికి ఆత్మ గౌరవం అందదు. అందుకే అందరి సమస్య కోసం నిలబడ్డప్పుడే ఆత్మగౌరవం కోసం సాగే పోరాటం కూడా ముందుకు సాగుతుంది. కులం గుర్తింపు కోసం పడే ఆరాటం ఆత్మ గౌరవాన్ని ఇవ్వదు.

కులం అస్తిత్వాన్ని కాపాడు తుంది. కుల వ్యవస్థ పునాదులను కొనసాగి స్తుంది. కులవివక్ష మీద, ఆధిపత్యం మీద, కుల దురహంకారం మీద పోరాటాన్ని బలహీన పరుస్తుంది. కులం అస్తిత్వం కోసం కాదు ఇప్పుడు పోరాడ వల సింది. కుల నిర్మూలన లక్ష్యంగా కృషి చేయాలి. అన్ని రంగాలలో ఆయా తరగతుల జనాభాకు తగిన వాటా కూడా ప్రజాస్వామిక మైనదే. కానీ పెట్టు బడిదారీ వ్యవస్థలో ఉన్న కొద్దిపాటి అవకాశాల లోనే కొద్దిమందికి కొద్దిపాటి వాటా అందు తుందే తప్ప ఆయా తరగతులలోని శ్రామికులందరికీ న్యాయం చేకూర్చడం సాధ్యపడదు.

ఆర్థిక రంగంలో కొద్దిమంది కాంట్రాక్టర్లు గానో, చిన్న పారిశ్రామిక వేత్తలు గానో, వ్యాపారస్థులు గానో అవకాశాలు పొందవచ్చు. రాజకీయ రంగంలో కొంతమంది కి పదవులు దక్కవచ్చు. అదికూడా తప్పేమీ కాదు. కానీ ఆయా సామా జిక తరగతుల్లోని కొంతమందిని తమ పెట్టుబడి దారీ వర్గంలో కలుపుకోవడం కోసమే పాలక వర్గాలు ఈ పని చేస్తారన్న స్పృహ ఉద్య మకారు లకు అవసరం.

**జనతా ప్రజాతంత్ర ఐక్య సంఘటన**

కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం ప్రకారం చిన్న పెట్టుబడిదారులు మిత్రవర్గాలే కదా అన్న ప్రశ్న ముందుకొస్తుంది. వీరు జనతా ప్రజా తంత్ర ఐక్య సంఘటనలో భాగమే. నిజమే, కానీ ఇక్కడ ఒక స్పష్టత అవసరం. ఈ చిన్న పెట్టుబడిదారులను కలుపుకుపోయేది వర్గ పోరాటం. వారిని పాలకవర్గాల వంచన చేర్చేది అస్తిత్వవాదం.. కుల పోరాటం. అందుకే కమ్యూనిస్టులు కలుపుకుపోవాలి.

వర్గపోరాటం బలోపేతమై నప్పుడే, కమ్యూనిస్టు ఉద్యమం తమకు భద్రత కల్పించగలదన్న విశ్వాసం కలిగినప్పుడే చిన్న పెట్టుబడిదారులు ప్రజల పక్షం వహిస్తారు. అందుకే ఈ వర్గాలను ప్రజల పక్షం ఆకర్షించాలంటే ప్రజా ఉ ద్యమాలను ఉధృతం చెయ్యాలి. ఆయా తరగతుల ప్రజానీకం లోని అత్యధి కులుగా ఉన్న పేదల సమస్యలు ముందుకు తేవాలి.

కులవివక్ష, కుల దుర హంకారం మీద, ఆధిపత్యం మీద తిరుగుబాటు చేయాలి. జనతా ప్రజాతంత్ర ఐక్య సంఘటన వర్గాల పొందిక. అది కులాల పొందిక కాదు. అందుకే కొన్ని కులాల ఐక్యత అన్న నినాదం జనతా ప్రజాతంత్ర ఐక్య సంఘటనలో పొస గదు. అందుకే కులవివక్ష మీద, కులవ్యవస్థ మీద పోరాటం ఎక్కుపెట్టాలి. కులవివక్ష

వ్యతిరేక పోరాటంలో, కులనిర్మూలన కృషిలో ఆయా సామాజిక తరగతుల నుండి అభివృద్ధి చెందిన మధ్యతరగతి వర్గం భాగం కావాలి. ఆయా తరగతుల నుండి ఎదిగిన ధనికవర్గాలు కూడా ఇందుకు సహకరించాలి.

**మార్క్సిజమే మార్గదర్శి**

''పురోగామి శక్తులకు బౌద్ధం పునాది అయితే... తిరోగామి శక్తులకు మనువాదం పునాది" అనే అభిప్రాయం కూడా ప్రచారంలో ఉన్నది. బౌద్ధం పుట్టిన నేపథ్యం సామాజిక పురోగ మనమే. ఒకానొక చారిత్రక దశలో పురోగామి శక్తుల ఆయుధం బౌద్ధం. వ్యవ సాయాభివృద్ధికీ, సామాజిక రంగంలో సమాన త్వానికీ ఊత మిచ్చింది. ఇప్పటికీ పురోగామి శక్తులకు స్ఫూర్తినిస్తుంది. నాడైనా నేడైనా మనువాదం తిరోగామి శక్తుల ఆయుధమే.

చరిత్రను శాస్త్రీయంగా పరిశీలించి ఆయా చారిత్రక దశల్లో పురోగామి పాత్ర పోషించిన శక్తుల అనుభవాలను క్రోడీకరించి, ఆ పోరాటాల వారసత్వాన్ని పుణికి పుచ్చుకునేదే కమ్యూనిస్టు సిద్ధాంతం. చార్వాకులైనా, బౌద్ధమైనా, వైష్ణవమైనా, శైవమైనా ఆయా చారిత్రక దశల్లో నిర్వ హించిన పాత్రను అర్థం చేసుకుని నేటి నిర్దిష్ట పరిస్థితుల్లో సమాజ మార్పుకు తగిన మార్గం ఎంచుకోవాలి. ఇందుకు తోడ్పడేదే మార్క్సిజం. కమ్యూనిస్టులు పునరుద్ధరణవాదులు కాదు. పురోగామి శక్తులు. అందుకే నేటి చారిత్రక పరిస్థితుల్లో పురోగామి శక్తులకు పునాది మార్క్సి స్టు సిద్ధాంతమే. బౌద్ధం అభ్యుదయకర పాత్రను అర్థం చేసుకోవాలన్నా, ఫూలే, అంబేద్కర్‌ల ఆశయాలు సాధించాలన్నా, మను వాదుల అణచివేతను ఎదిరించాలన్నా మార్క్సిస్టు సిద్ధాంతమే ఆధునిక, శాస్త్రీయమైన ఆయుధం.

**కులమా... వర్గమా?**

దళితులు రాజ్యాధికారానికి వస్తే తప్పే ముందీ అనే వాదన కూడా ఉన్నది. నిజమే, తప్పేమీ లేదు. ఉత్తర ప్రదేశ్‌లో మాయావతి నాయ కత్వంలో బీఎస్పీ ప్రభుత్వం ఏర్పడింది కూడా. బీహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు వంటి రాష్ట్రాలలో సుదీర్ఘకాలం బీసీల నాయకత్వంలో ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. బీహార్‌లో ఎంబీసీల నాయకత్వంలోనే ఎక్కువకాలం ప్రభుత్వాలు ఉన్నాయి. అగ్రవరా?లకు తప్ప ఇతరులకు పరి పాలించే హక్కు గానీ, శక్తిగానీ లేదనడం సరైంది కాదు. కానీ దళితులు లేదా బీసీలు రాజ్యాధి కారానికి వస్తే ఆయా సామాజిక తరగతుల ప్రజలందరికీ విముక్తి లభిస్తుందనుకోవటం పొరపాటే. ఇప్పటివరకూ దేశంలో అనుభవం కూడా అదే.

దళితులలో లేదా బీసీలలో కొద్దిమందికి పదవులు దక్కవచ్చు. అధికారం చేజిక్కవచ్చు. కానీ కులవివక్ష, కులవ్యవస్థ అంతం కాదు. ఏ కులం అధికారంలో ఉండాలి అనే చర్చ కులాలు సంఘటితం కావడానికే తోడ్పడుతుంది. కులవివక్ష, కులవ్యవస్థ కొన సాగింపునకే తోడ్పడేది. కార్మికులు, వ్యవ సాయ కూలీలు, కౌల్దారులు, పేద, మధ్యతరగతి రైతు లు, వృత్తిదారుల సమస్యలు గానీ, మహిళలు, మైనార్టీల సమస్యలు గానీ పరిష్కారం కాకపోగా సరళీకృత ఆర్థిక విధానాలను అమలు జరపడా నికి ఈ ప్రభుత్వాలు వెనకాడ లేదు. అందుకే ఏ కులం అధికారంలోకి రావాలి అనే ప్రశ్న సమస్యల పరిష్కారానికి తోడ్పడదు. శ్రామికుల విభజనకే తోడ్పడుతుంది. ఏ వర్గం అధికారంలోకి రావాలనే ప్రశ్న శ్రామికుల విముక్తికి తోడ్పడుతుంది. కులవివక్ష వ్యతిరేక పోరాటానికీ, కుల నిర్మూలన కృషికీ తోడ్పడుతుంది.

**నిజాయితీ - నిబద్ధత**

అన్నిరకాల దోపిడీ నుండి, వివక్షల నుండి, ఆధిపత్యం నుండి విముక్తి కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులు సైద్ధాంతిక స్పష్టతతో వ్యవహరిం చాలి. లేనట్టయితే చేస్తున్న శ్రమంతా వృథా అవుతుంది. కులాలు, వర్గాలతో నిండిన సమా జంలో సాధారణ ప్రజలలో సైద్ధాంతిక గందర గోళం సహజం. సమస్యల పరిష్కారం కోసం ఎవరి మార్గంలో వారు ప్రయత్నం చేస్తున్నప్పుడు ఎవరి సిద్ధాంతాలు వారికి ఉంటాయి.

అవి మార్క్సిస్టు సిద్ధాంతం కానప్పుడు తప్పటడుగులూ సహజమే. అయినా న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పనిచేసే శక్తులన్నీ కలిసి నడ వటం చారిత్రక అవసరం. శాస్త్రీయ మార్గాన్ని అనుసరించేది కమ్యూనిస్టులే అయినా కమ్యూని స్టులు మాత్రమే ఒంటరిగా సాధించే లక్ష్యాలు కాదివి. అనేక ప్రవాహాలను కలుపుకు పోవాలి. అప్పుడే అది మహాప్రవాహం అవు తుంది. విప్లవోద్యమానికి బాటలు వేస్తుంది.

ఈ మహా ప్రవాహానికి దిశానిర్దేశం చేయవలసిన కమ్యూ నిస్టులు గందరగోళానికి గురికానప్పుడే ఇది సాధ్యం. అందుకే కమ్యూనిస్టులు, అన్ని స్థాయిల లోని పార్టీ శ్రేణులు సైద్ధాంతిక స్పష్టతతో, ఐక్య అవగాహనతో ముందుకు సాగాలి. భావో ద్వేగాలకు లోనయితే నష్టం జరుగుతుంది. మొహమాటానికో, ఎదుటివారి మెప్పు పొందేందుకో, ఉద్వేగంలోనో కమ్యూనిస్టు అవ గాహనకు భిన్నంగా

మాట్లాడితే ప్రజాశ్రేణులలో గందర గోళానికి దారితీస్తుంది. కమ్యూనిస్టు శ్రేణుల లోనూ ఐక్యతను బలహీన పరుస్తుంది. మోహ మాటంతోనో లేదా వైరుధ్యాన్ని తప్పించుకోవడం కోసమో కమ్యూనిస్టు వైఖరికి భిన్నంగా వ్యవహ రిస్తే సామాజిక శక్తులు సైతం కమ్యూనిస్టుల నిజాయితీని శంకిస్తారు. అదే సమయంలో కుల వివక్ష వ్యతిరేకం గానూ, కుల నిర్మూలన కోసం జరిగే ఉద్యమంలో కమ్యూనిస్టులు అగ్ర భాగాన నిలబడితే హర్షిస్తారు. కమ్యూ నిస్టులతో భుజం భుజం కలువుతారు. కమ్యూనిస్టుల నిజాయితీని గౌరవిస్తారు. అవకాశ వాదం హద్దులను చెరి పేస్తుంది. తప్పులను గుర్తించి సరిదిద్దుకునే లోపే నష్టం జరిగి పోతుంది. సూత్రబద్ధమైన వైఖరి మాత్రమే కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను నిలబెడు తుంది. శ్రామికులను ఐక్య పోరాటం వైపు నడుపుతుంది. అందుకే వర్గ దృక్పథం ప్రదర్శించడంలో ధైర్యం, నిజాయితీ ప్రదర్శించాలి.

**అవకాశవాదాన్ని తిరస్కరించాలి**

కులం విషయంలో బూర్జువా పార్టీలు అవకాశవాదాన్నే ప్రదర్శి స్తాయి. ఒకవైపు అగ్రకుల పెత్తందారీ ధోరణి ప్రదర్శిస్తూనే మరోవైపు ఎస్సీ, ఎస్టీ, బీసీలను రెచ్చగొట్టేందుకు ఏమాత్రం వెనకాడరు. కులవివక్ష పట్లా, కుల దురహంకార హత్యల పట్లా వీరు స్పందించరు. మధుకర్, నరేష్ వంటి వారి హత్యల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఆర్ఎస్ వంటి పార్టీలు స్పందించలేదు. కులవివక్ష అంతం చేయటం వారికి ఇష్టం ఉండదు. కులాన్ని వాడు కోవటం, కులవ్యవస్థను కాపాడటమే వారి లక్ష్యం. భూస్వాములు, పెట్టు బడిదారుల రాజకీయ ప్రతినిధులే కదా వారు. అందుకే కుల వ్యవస్థను కాపాడతారు. కులవివ క్షనూ కొనసాగిస్తారు.

కుల కొట్లాటలను రెచ్చ గొడతారు. వర్గ పోరాటం ఉధృతం చేయటం ద్వారానే మతోన్మాదాన్ని కానీ, కుల దురహంకారాన్ని గానీ ఎదుర్కోగలము. కేవలం ఆర్థిక రంగంలో మాత్రమే కాదు, సామాజిక రంగం లోనూ, సాంస్కృతిక రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ వర్గపోరాటం చేయాలి. సామా జిక సమస్యల పట్ల కార్మికవర్గం స్పందిం చాలి. అన్ని రకాల వివక్షలనూ ఎదిరిం చాలి. మధుకర్‌ను హత్య చేసింది బీసీ లైనా, నరేష్‌ను హత్య చేసింది అగ్రవరా? లైనా, మహిళా కలెక్టర్ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి గిరిజనుడైనా, ఈ వివక్షల న్నింటినీ వ్యతిరేకించవలసిందే. ఈ ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాడ వలసిందే. అణగారిన తరగతులనూ, శ్రామికులనూ కలిపి నడిపే బంధం కులం కాదు. కలిపి నడిపే బంధం ఆధిపత్యం మీద, కులవివక్ష మీద పోరాటం మాత్రమే. అది దోపిడీ మీద తిరుగుబాటు మాత్రమే. ఆర్థిక, సామాజిక సమస్యల మీద జమిలిగా పోరాడటమంటే అర్థం ఇదే.

## సామాజిక న్యాయ సాధనకు పోరాటాలే శరణ్యం

**కెవిపిఎస్ సదస్సులో మైనారిటీస్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.ప్రవీణ్‌కుమార్**

భారత రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం సాధించాలంటే పోరాటాలే శరణ్యమని మైనారిటీస్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఒంగోలు అంబేద్కర్ భవనంలో 'రాజ్యాంగం-సామాజిక న్యాయం-ఎదుర్కొంటున్న సవాళ్ళు' అనే అంశంపై ఆదివారం సదస్సు నిర్వహించారు. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా ప్రవీణ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు.

ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితాన్ని కనీసం పాఠ్యాంశాలలో కూడా చేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలు చదువు కోవటంతో పాటు వారి పిల్లలను చదివించాలని, విద్యతో విజ్ఞానం, సమకాలీన రాజకీయ పరిస్థితులు, సామాజిక న్యాయానికి జరుగుతున్న వివక్ష వంటి విషయాలు తెలుసుకునే అవకాశం ఉందని అన్నారు. సామాజిక న్యాయం అమలులో అనాది కాలం నుండి వివక్ష కొనసాగు తోందని, ఈ సవాళ్ళను అధిగమించాలంటే న్యాయ పోరాటాల ద్వారానే సాధ్యమవు తుందని తెలిపారు.

హైదరాబాద్ శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత మాట్లాడుతూ.. దేశంలో ఖాళీగా ఉన్న యువతను ఆకర్షించేందుకు బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. డిఎస్ఎంఎం జాతీయ సమన్వయకర్త వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కుల వివక్ష నిర్మూలన కోసం కెవిపిఎస్ సంస్థలు జాతీయ స్థాయిలో దళితులు, వెనుకబడిన వర్గాల కోసం పనిచేస్తున్నా యన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ యూని వర్సిటీ విద్యార్థి యూనియన్ కార్యదర్శి దుగ్గిరాల శ్రీకృష్ణ మాట్లాడుతూ.. విశ్వవిద్యాల యాలలో కుల వివక్ష కొనసాగుతుందని, ప్రశ్నించిన వారిని సంఘ విద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని, సామాజిక న్యాయం కోసం పోరాడితే విద్యార్థులను జైళ్ళపాలు చేస్తున్నారని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేస్తే సామాజిక న్యాయం అమలవుతుందన్నారు. ప్రముఖ నాటక రచయిత పాటిబండ్ల ఆనందరావు గబ్బిలం కావ్యగానం చేయగా, ప్రముఖ నాయకులు నూకతోటి శరత్ కెవిపిఎస్ రాష్ట్ర మహాసభల గీతాన్ని ఆలపించి అలరించారు. అంబేద్కర్ రథం గీతాల సిడిని ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దడాల సుబ్బారావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శి రాఘవులు, రఘురామ్, నాయకులు పాల్గొన్నారు.

# దళితుల ఆలయ ప్రవేశానికి పెత్తందారుల అంగీకారం

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఉద్యమం ఫలితంగా కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిరుమాన్‌దొడ్డిలో దళితులను ఆలయ ప్రవేశానికి అధికారుల సమక్షంలో పెత్తందారులు అంగీకరించారు. గ్రామంలో ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన సందర్భంగా దళితులను పెత్తందారులు ఆలయ ప్రవేశానికి అనుమతించకపోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

ఈ నేపథ్యంలో ఆ గ్రామాన్ని సందర్శించి కెవిపిఎస్ నాయకులు దళితులకు అండగా నిలిచారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రమాల్యాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు గ్రామంలోని దళితవాడను సందర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆలూరు సిఐ అబ్దుల్ గౌస్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ వెంకటరమణ గ్రామంలోని ఇరువర్గాలను మారెమ్మ గుడి వద్ద సమావేశపరిచారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి జిఒ105ను అమలు చేస్తున్నారా అని సిఐ అబ్దుల్ గౌస్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులును అడిగారు.



జస్టిస్ పున్నయ్య సిఫార్సు మేరకు ఈ జిఒ అమల్లోకి వచ్చినా అధికార యంత్రాంగం మాత్రం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం దళితులు ఆలయ ప్రవేశానికి తాము సిద్ధంగా ఉన్నా మని చెప్పారు.

ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం పూజల్లో భాగంగా 41 రోజుల పాటు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తారన్నారు. అంతవరకు అన్ని సామాజిక వర్గాలకూ ఆలయ ప్రవేశం ఉండదని, దీంతో అప్పటివరకు ఆగాలని ఇతర సామాజికవర్గాలకు చెందిన వారు కోరడంతో దళితులు కూడా సానుకూలంగా స్పందించారు. అధికారుల సమక్షంలోనే ఇరువర్గాలకు చెందిన పెద్దలు అంగీకార పత్రాలను రాసుకున్నారు.

# దళితులపై దాడులకు నిరసనలు

గుంటూరు జిల్లా పెదగొట్టిపాడు, కర్నూలు జిల్లా నక్కలదిన్నె, కడప జిల్లా మైదుకూరు, విశాఖ జిల్లా పోతుల పాలెంలలో దళితులపై దాడి చేసిన అగ్రకులాల వారిని కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. మహారాష్ట్రలోని కోరెగాం గ్రామంలో జరిగిన సంఘటనకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. తమిళనాడు కొత్త సంవత్సర వేడుకలు జరిపినందుకు దళితులపైన దాడి చేశారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బలహీన వర్గాలు, పేదలపై, దాడులు, సాంఘిక బహిష్కరణలు పెరిగిపోయాయని తెలిపారు.

**ప్రజాసంఘాల నాయకులు అరెస్టులు**

గుంటూరు జిల్లా పెదగొట్టిపాడు బాధితులను పరామర్శించేందుకు బయలుదేరిన కెవిపిఎస్, దళిత, ప్రజా సంఘాల నాయకుల్ని పోలీసులు మార్గమధ్యలో అరెస్ట్ చేశారు. గుంటూరులోని జాతీయ రహదారిపై 15 మంది దళిత, ప్రజాసంఘాల నాయకులను అరెస్ట్ చేసి, గుంటూరు రూరల్, నల్లపాడు పోలీసు స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయకుండా, బాధితులకు సంఘీభావం తెలిపేందుకు వెళుతున్న నాయకుల్ని అరెస్ట్ చేయటం దారుణమని, ప్రజాస్వామ్య హక్కులకు ఈ చర్య భంగకరమని పేర్కొన్నారు.

**కెవిపిఎస్ నిరసన**

కెవిపిఎస్ ఆధ్వర్యంలో కడప, శ్రీకాకుళం, విజయనగరం, ఒంగోలు, అనంతపురం, తిరుపతి, విజయవాడ (తాడేపల్లి) కర్నూలు, పశ్చిమగోదావరి, విశాఖ జిల్లాల్లో ఆందోళన చేశారు. తెనాలిలో జరిగిన నిరసన సందర్భంగా కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి బొనిగల అగస్టీన్ మాట్లాడుతూ.. దళితులపై దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెదగొట్టి పాడులో దళితులపై దాడి జరిగి మూడు రోజులైనా నిందితులను అరెస్టు చేయకపోవడం విచారకరమన్నారు.

# పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి



పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, పని ప్రదేశాల్లో వేధింపులు ఆపాలని, ఇందుకు అవసరమైన చట్టాల్ని తీసుకురావాలని దళిత శోషన్ ముక్తిమంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదోన్నతుల్లో రిజర్వేషన్ల అమలుకు జీఓలు జారీ చేసినా అమలు జరగకుండా అడ్డుపడుతున్నారన్నారు.


కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పట్ల పని ప్రాంతాల్లో కులవివక్ష, వేధింపులు, అవమానాలకు గురి చేస్తున్నారన్నారు. దీంతో అనేక మంది ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. సమస్య పరిష్కారానికి ప్రతి శాఖలో అత్యాచారాల నిరోధక చట్టాన్ని అమలు చేసే మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. గుంటూరు జిల్లాలో వైద్యఆరోగ్య శాఖ ఉద్యోగి నన్నం రవికుమార్ పదోన్నతి కోసం పోరాడి ట్రిబ్యునల్‌లో విజయం సాధించారని, ఆ సమయంలో ఉన్నతాధికారుల వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్య క్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీలు మినహాయిస్తే మిగిలిన ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రమోషన్లలో రిజర్వేషన్లు పాటించడం లేదన్నారు. పంచాయతీ రాజ్, వ్యవసాయశాఖ ప్రమో షన్లలో రిజర్వేషన్లు ఏంటనే పరిస్థితి ఉందన్నారు.

సేవా స్తంబ్ రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ మాట్లాడుతూ సీనియారిటీ లిస్టులో అర్హులైన వారు ఏ స్థానంలో ఉన్నప్పటికీ వారిని ముందుకు తెచ్చి ప్యానల్‌లోని ప్రయోషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ నిబంధనల్ని పాటించకుండా ఉన్నతాధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా రన్నారు. ఆర్థిక శాఖ ఉద్యోగుల సంఘం ఎస్సీ నాయకులు శ్రీనుబాబు మాట్లాడుతూ సచివాలయంలో ఆర్థిక శాఖలో దళితులకు పదోన్నతులు ఇవ్వలేదన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్ చేసిన పోస్టుల్ని రోస్టర్ పద్ధతిలో సాంఘిక సంక్షేమ శాఖ నిబంధనల ప్రకారం వారితో భర్తీ చేయాలని, అన్ని శాఖల్లో పదోన్నతుల లిస్టుల్ని విడుదల చేయాలని, ఇందుకోసం రాష్ట్ర స్థాయిలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి అధ్యక్షతన మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి దాడులు, ప్రయోషన్లు, రిజర్వేషన్లు, సబ్‌ప్లాన్ నిధులు తదితర అంశాల్ని సమీక్షించాలని, ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్ల లో వివక్షను అంతం చేయాలని సమావేశంలో తీర్మానించారు.


ఎస్ఎస్ఎ ఉద్యోగుల సంఘం నాయకులు లాజర్, విద్యాశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు అప్పారావునాయుడు, ఎస్టీ సంఘం నాయకులు కిరణ్‌రాజు, డిహెచ్‌పిఎస్ నాయకులు బట్టి రాయప్ప, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ ఎం.జగన్మోహన రావు, రంగారావు, యానాది సంఘం నాయకులు రామచంద్రయ్య, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, నాయకులు నల్లప్ప, రామకృష్ణ, సుబ్బన్న, శ్రీనివాసులు, నటరాజ్, ఆనంద్, కృష్ణమోహన్, రఘురాం పాల్గొన్నారు.

## 'డిఎస్ఎంఎం' నూతన కార్యవర్గం ఇదే..


దళిత్ శోషణ్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) అఖిల భారత నూతన కమిటీ 52 మందితో ఏకగ్రీవంగా ఎన్నికైంది. జాతీయ అధ్యక్షులుగా కె.రాధాక్రిష్ణన్ (కేరళ), ప్రధాన కార్యదర్శిగా రామచంద్రదోమ్ (పశ్చిమబెంగాల్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో జరుగుతున్న డిఎస్ఎంఎం జాతీయ ద్వితీయ మహాసభల్లో చివరి రోజు సోమవారం ఈ కమిటీ ఎన్నికైంది. ఉపాధ్యక్షులుగా సుభాషిణి అలీ (ఢిల్లీ కేంద్రం), సుధాస్‌దాస్ (త్రిపుర), గోపాలక్రిష్ణ (కర్నాటక), శైలేంద్రకంబ్లే (మహారాష్ట్ర), రాంకుమార్ బెహపుల్ పురియా (హర్యానా), కార్యదర్శులుగా వి.శ్రీనివాసరావు (ఢిల్లీ), శామ్యూల్‌రాజు (తమిళనాడు), సైలాబ్‌బాబు (తెలంగాణా), ఆండ్ర మాల్యాద్రి (ఆంధ్రప్రదేశ్), నాథూప్రసాద్ (ఢిల్లీ), కోశాధికారిగా జి.మమత (ఢిల్లీ) ఎన్నికయ్యారు. మిగిలిన వారు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.



జాతీయ అధ్యక్షుడు రాధాక్రిష్ణన్



జాతీయ ప్రధాన కార్యదర్శి రామచంద్రదోమ్



కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి (ఆంధ్రప్రదేశ్)

# దళితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం



జెర్రిపోతులపాలెంలో టిడిపి నేతల దాడికి గురైన దళితులకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం సాగిస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి అన్నారు. దళితులపై టిడిపి నేతల పాశవిక దాడిని ఖండిస్తూ పెందుర్తి మండల పరిషత్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి అధికారంలోకొచ్చాక దళితులపై దాడులు పెచ్చుమీరాయన్నారు. ఓ దళిత మహిళను అధికార టిడిపి నేతలు దాడి చేస్తే, బాధితురాలిని రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, ప్రజాప్రతినిధులు పరామర్శించక పోవడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రికి దళిత మంత్రులు, ప్రజాప్రతినిధులు కొమ్ము కాయడం వల్లే దళితులపై దాడులు పునరావృతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు మాట్లాడుతూ పాదయాత్రలో తాను దళితులకు అన్యాయం చేయడం వల్లే ఓటమి పాలయ్యానని ముఖ్య మంత్రి చంద్రబాబు పశ్చాతాపం ప్రకటించారన్నారు. తీరా అధికారంలో కొచ్చాక దళితుల నుంచి భూములను లాక్కుని ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా టిడిపి నేతలకు ఇళ్లు కట్టిస్తున్నారని విమర్శించారు. కొందరు ప్రజాప్రతినిధులు దళితుల భూములను ఆక్రమించుకుని చెరువు తవ్వకాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 9/77 చట్టం ప్రకారం దళితులకు కేటాయించిన భూములను నోటీసు ఇవ్వకుండా స్వాధీనం చేసుకోవడం రాజ్యాంగ ఉల్లంఘన అనే విషయం ఆర్‌డిఒ, తహ శీల్దార్‌లకు తెలియదా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బన్న, నగర అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి, ఆర్.కె.రాజు, అప్పలస్వామి, లక్ష్మి సిపిఎం నగర, జిల్లా కార్యదర్శులు గంగారావు, లోకనాథం మాట్లాడారు.

## విజయవాడ నగరంలో స్మశానస్థల పోరాటం

బ్రతికివున్న దళిత ప్రజలకు ఏ విధమైన భద్రత లేదు. చివరకు శవాలను పూడ్చడానికి ఏమాత్రం స్థలం లేదు. మౌలికవసతులు అందక జీవితాలు చితికి, ఛిద్రమైపోతున్నాయి. క్షణం, క్షణం పాలకులు విసురుతున్న పాచికలలో పావులవుతున్నారు దళితప్రజలు. ప్రాణాలున్నా! శవాలుగా జీవిస్తున్నారు. ఒక్కొక్క గుడిసెలో 2 లేక 3 కుటుంబాలు ఇరుక్కుని కాపురాలుంటున్నారు. ఈ 14పేటల దళితప్రజలు. దళితప్రజలు అధిక సంతానం, ఆకలి, దరిద్ర్యం, చేతిలో డబ్బులేక, అప్పులు, ఆహారకొరత, కరువు, కాటకాలతోనూ, పలురకాల జబ్బులతోనూ పేటల్లో రోజుకి ఇద్దరు, ముగ్గురు చనిపోతున్నారు. చనిపోయిన వారికి అంతిమ కననసంస్కారం గౌరవప్రదంగా అందించేందుకు కనీసం ఆరడుగుల స్మశానస్థలం లేక కడుదీనస్థితి దళిత ప్రజలది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సున్నంబట్టీల సెంటర్‌లో నిండిపోయిన 14పేటల దళితప్రజల స్మశాన స్థలానికి ప్రత్యామ్నాయంగా 30-1-2006, తీర్మానం నెం 94/845, 96/847, 97/848, 98/849 సదరు ప్రతిపాదనలో వున్న ఆర్.ఎస్.నెం.43లో 4 ఎకరాలు ఒకేసారి దళితులకు, దళితేతరులకు స్థలం కేటాయించారు. 2ఎకరాలు అగ్రకులాలు రుద్రభూమి పేరుతో కోట్లు ఖర్చుచేసి స్మశానాన్ని భూతల స్వర్గంగా మార్చుకున్నారు. మిగిలిన రెండు ఎకరాల స్మశానస్థలాన్ని కననభూమిగా ఉపయోగించుకోనీయకుండా కులవివక్షతతో అవరోధాలు కల్పిస్తున్నారు. 12-12-2007 సంత్సరంలోఆర్.సి.జి.2-27111/2005 శ్రీ నటరాజన్‌గుల్జార్ కమీషనర్‌గా మంజూరు చేసి ఎలాట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చారు. ఆనాటి కార్పొరేషన్ కౌన్సిల్ తీర్మానించి పటమట రామలింగేశ్వర నగర్‌లో 2 ఎకరాల స్మశానస్థలం కేటాయించి 10 సంవత్సరాలు అయింది. 14 దళిత పేటలకు కేటాయించిన స్మశాన స్థలంలోకి వెళ్ళనీయకుండా స్థానిక టి.డి.పి.నాయకులు ఆళ్ళ చెల్లారావు, బహదూర్ ప్రజలను రెచ్చగొట్టి గొడవలు చేయిస్తున్నారు. ఇది తగునా? నిన్న,మొన్నటి వరకు దళితులకు ఇచ్చిన హామీలను ఎం.ఎల్.ఏ.రామ్మోహన్, మేయర్ శ్రీధర్‌లు తుంగలో తొక్కారు. ఇది దళిత ప్రజలను మోసం చేయడం కాదా? అధికార బలంతో పోలీసులు, కార్పొరేషన్ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారు. దళిత ప్రజల్ని అరెస్టులు చేసి, రౌడీషీట్ పెడతామనీ బెదిరించే కుట్ర చేస్తున్నారు.

# కదంతొక్కిన దళితులు



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్వంత జిల్లాలో దళితులపట్ల జరిగే కులవివక్షత వ్యతిరేకిస్తూ, తమ పట్ల వివక్షను అరికట్టాలని, తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దళితులు కదం తొక్కారు. చిత్తూరు కలెక్టరేట్ గేట్ల వద్ద బైఠాయించిన ఆందోళనకారులు.. కలెక్టర్ తమ వద్దకు వచ్చి సమస్యలను వినాలని, అర్జీలు స్వీకరించాలని, పరిష్కారం చూపాలని పెద్దపెట్టున నినదించారు. ఆందోళనకారుల వద్దకు వచ్చేందుకు విముఖత చూపి బయటకు వెళ్లిపోయిన కలెక్టర్ చివరికి ధర్నా వద్దకు వచ్చి దళితుల నుంచి అర్జీలను స్వీకరించక తప్పలేదు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 'చలో కలెక్టరేట్' జరిగింది. దీంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. మధ్యాహ్నం 12 గంటల వరకూ కార్యక్రమానికి జనం తరలి వస్తూనే ఉన్నారు. వచ్చినవారు వచ్చినట్లుగా కలెక్టరేట్ రెండు గేట్ల వద్ద బైఠాయించారు. ఒక గేటు వద్ద దళిత్ శోషణ్ ముక్తి మంచ్ జాతీయ నాయకులు బివి రాఘవులు, మరో గేటు వద్ద మరో జాతీయ నాయకుడు వి.శ్రీనివాసరావు దళితులతో కలిసి కూర్చున్నారు. కలెక్టర్ ప్రద్యుమ్న ఎంతకూ బయటకు వచ్చి దళితుల నుంచి అర్జీలు స్వీకరించలేదు. పైగా పెద్దఎత్తున ఆందోళన జరుగుతున్నప్పటికీ కార్యాలయం నుంచి బయటకు వెళ్లిపోయారు. దీంతో దళితులు చెన్నయ్ – బెంగుళూరు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గంటసేపు రాకపోకలు స్తంభించి పోయాయి. పోలీసులు పలుదఫాలు నాయకులతో చర్చలు జరిపారు. అయినా వారు వెనక్కు తగ్గలేదు. చివరికి కలెక్టర్ దిగొచ్చారు. వెనుదిరిగి కలెక్టరేటుకు వచ్చారు. దీంతో దళితులు రాస్తారోకోను విరమించారు. అనంతరం నాయకులు కలెక్టర్ ప్రద్యుమ్నను కలిసి అర్జీలను అందజేశారు. అంతకుముందు ఆందోళనకారులనుద్దేశించి బివి రాఘవులు, వి.శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు తదితరులు దళితులకు జరుగుతున్న వివక్షపై ప్రసగించారు. దళితులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు వివిధ రూపాల్లో దళితులకు జరుగుతున్న అన్యాయాలను కళారూపాల ద్వారా ప్రదర్శించారు. మహాధర్నాలో పిడిఎఫ్ ఎంఎల్సి యండపల్లి శ్రీనివాసులరెడ్డి, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి, అధ్యక్షులు కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కృష్ణయ్య జిల్లా అధ్యక్షులు కె.కుమార్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వందవాసి నాగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, చైతన్య, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అంజయ్యతోపాటు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు కెవిపిఎస్ నాయకులు నల్లప్ప, నటరాజు, గణేష్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

**సిఎం సొంత జిల్లాలో వివక్ష సిగ్గుచేటు : బివి రాఘవులు**

దళితుల మహాధర్నానుద్దేశించి దళిత్ శోషణ్ ముక్తి మంచ్ జాతీయ నాయకులు బివి రాఘవులు.. మాట్లాడుతూ సిఎం సొంత జిల్లాలో దళితులు వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటన్నారు. కులవివక్ష అంతమయ్యే వరకూ పోరాటాలు చేస్తామని, అధికారులు స్పందించకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. బెల్టుషాపులు, అవినీతి, ఇసుక మాఫియాను ప్రక్షాళన చేస్తామని సిఎం పదేపదే చెబుతున్నారని, అయితే వాటికన్నా తీవ్రంగా ఉన్న కులవివక్షను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దేశానికి రాష్ట్రపతిగా దళితుణ్ణి నియమిస్తారు గానీ, టిటిడి ఈవోగా పనికిరారా అని ప్రశ్నించారు. కనీసం జేఈవోగా కూడా దళితుణ్ణి నియమించక పోవడం శోచనీయమన్నారు. పచ్చికాపల్లం దళితులకు జరుగుతున్న అన్యాయంపై వైసిపి ఎంఎల్ఏ నారాయణస్వామి నోరు మెదపకపోగా పెత్తందారుల కొమ్ముగాశారన్నారు. గరగపర్రు దళితులకు జగన్ మద్దతు ఇచ్చారని, ఆయనకు చిత్తూరు జిల్లా వివక్ష పట్టదా అని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలో దళిత ఎంపిలు, ఎంఎల్ఏలు ఏం చేస్తున్నారు అనిప్రశ్నించారు.

**దళితుల భూములు కార్పొరేట్‌కు ధారాదత్తం :**

**వి.శ్రీనివాసరావు**

30 ఏళ్లుగా అమల్లో ఉన్న ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్‌ను మోడి ఒక్క కలం పోటుతో రద్దు చేశారని, దీని వ్యయాన్ని పర్యవేక్షించే వారు కూడా లేరని దళిత్ శోషణ్ ముక్తి మంచ్ జాతీయ నాయకులు వి. శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల భూములు లాక్కుని కార్పొరేటు కంపెనీలకు అప్పజెప్పుతున్నారన్నారు. దళితుల భూముల్లోనే చెరువులు తవ్వుతున్నారని, ఫ్యాక్టరీలు పెడుతున్నారని వేరే భూములు లేవా? అని ప్రశ్నించారు. డికెటి భూములపై దళితులకు సంపూర్ణ అధికారముందన్నారు. స్మశానవాటికలు కల్పించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన 1235వ నెంబరు జిఓను అమలు చేయాలని డిమాండు చేశారు.

# పోరాటాలకు ప్రతిరూపం 'ప్రతిఘటన' పత్రిక



కుల వివక్ష వ్యతిరేక పోరాటాలకు ప్రతిరూపంగా సామాజిక 'ప్రతిఘటన' పత్రిక నిలుస్తోందని దళిత్ శోషణ్ ముక్తిమంచ్ అఖిల భారత కన్వీనర్ వి.శ్రీనివాసరావు అన్నారు. దళిత, గిరిజన మైనార్టీ హక్కుల గళాన్ని బలంగా వినిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి ఎంబి భవన్‌లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన 'సామాజిక ప్రతిఘటన త్రైమాసిక పత్రిక'ను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత దళిత గిరిజన మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయన్నారు. దాడుల నివారణ చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం వాటిని ప్రోత్సహించడం దారుణమన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వ రంగ సంస్థలను సర్వనాశనం చేస్తోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయివేటు రంగాన్ని పెంచి పోషిస్తున్నాయని పేర్కొన్నారు. బడా కంపెనీలకు కోట్ల రూపాయలు రాయితీలిచ్చి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నాయన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తికి భిన్నంగా కార్పొరేట్ శక్తులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడుస్తున్నా దళిత, గిరిజన, మైనార్టీల పట్ల వివక్ష కొనసాగుతోంద న్నారు. రాష్ట్రంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు కావడం లేదన్నారు. చిత్తూరు జిల్లాలో మహాభారత ఉత్సవాల్లో కొనసాగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి సుబ్రమణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నటరాజన్, రాష్ట్ర నాయకులు తిరుపాల్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి యాదగిరి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు




దళితుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆనంద్‌బాబు పేర్కొన్నారు. శ్రీయర్రమల కొండప్పగారి 41వ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో 70 సంవత్సరాల స్వాతంత్ర్యం, దళితుల సంక్షేమంపై జిల్లా సదస్సును బుధవారం స్థానిక ఎన్‌జివో హోంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు సిఆర్ఎస్‌డి సంస్థ అధినేత సత్యబోస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల సంక్షేమానికి ప్రభుత్వ అధికారులు గండికొడుతున్నారని అన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని కూల దోస్తున్నారని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్‌లో దళితులకు రుణాలు మంజూరు చేయకుండా అధికార నాయకుల తొత్తులకే మంజూరు చేస్తున్నారని చెప్పారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ దళితుల అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం వచ్చిన అనంతరం నిధులు పెరిగినా అధికార నాయకులు వాటిని పక్కనపెట్టి వారి స్వంత ప్రయోజనాల కోసం తాపత్రయ పడడం దురదృష్టమన్నారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వీరన్న మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దళితుల, క్రిస్టియన్లపై దాడులు పెరిగాయని అన్నారు. ఎపి ప్రభుత్వం దళితులపై దాడుల చేయలేకపోయినా సంక్షేమ పథకాల అభివృద్ధికి అడ్డుపడుతున్నారని అన్నారు. బాబువస్తే జాబు వస్తుందని నాడు చెప్పినా ఈనాటికి కూడా దళిత వాడల్లోని నిరుద్యోగులు ఆటోడ్రైవర్లు, హమాలీలుగా కొనసాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సభ్యులు, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# అమ్మలా చూసుకున్నాడు

## కౌసల్య ఆవేదన

"నేను అతనితో ఎనిమిది నెలలు కలిసి జీవించాను. అతను మా అమ్మలా ప్రేమగా చూసుకునేవాడు. నాకు వంట చేసి పెట్టేవాడు, బట్టలు వుతికేవాడు, నన్ను చిన్నపిల్లలా నాపట్ల శ్రద్ధ చూపేవాడు. సమాజంలో మహిళల పట్ల గౌరవం వుందని' ఆయన్ను చూస్తే తెలుస్తుందని ఇటీవల తమిళనాడులో హత్యకు గురైన శంకర్ భార్య కౌసల్య కన్నీటితో తెలిపింది.

'ఇతరులకు ప్రేమ అంటే చాలా అర్థాలున్నాయి. ప్రేమ నాకు ఆత్మగౌరవాన్ని ఇచ్చింది' అని తెలిపింది. తక్కువ కులానికి చెందిన వ్యక్తి తమ కుమార్తెను మోసం చేసి పెళ్లి చేసుకున్నాడనే కోపంతో శంకర్‌ను కౌసల్య తండ్రి, అతని అనుచరులు ఉడుమల్‌పేట బస్టాండులో నిల్చుని ఉండగా నరికి చంపారు. ఈ దాడిలో కౌసల్య కూడా గాయపడింది.

కౌసల్య 19 సంవత్సరాల వయసులో కాలేజీలో 2015లో ఇంజనీరింగ్ చదువుతున్నపుడు శంకర్‌తో ప్రేమలో పడింది. ఆమెది మధ్యతరగతి కుటుంబం అయినప్పటికి రాజకీయంగా పలుకుబడి కలిగిన తేవార్ కమ్యూనిటీకి చెందిన పళని ప్రాంతంలో పెరిగింది. శంకర్‌ది దళిత కులానికి చెందిన కుటుంబం. అతని తండ్రి వెలసామి దినసరి కూలి. వారి కుటుంబంలో తొలిసారిగా కాలేజీకి వెళ్లి చదువుకున్న వ్యక్తి శంకరే. అయితే కౌసల్య కుటుంబసభ్యులు శంకర్‌తో పెళ్లికి అంగీకరించక వేరే సంబంధాలు చూస్తుండటంతో ఆమె, ఇంటి నుండి పారిపోయి గుడిలో శంకర్‌ను పెళ్లి చేసుకుంది. కొంతకాలం వారి కాపురం సజావుగానే సాగింది. అనంతరం శంకర్‌కు కౌసల్య కుటుంబం నుండి వందల సంఖ్యలో బెదిరింపు కాల్స్ వచ్చాయి. చంపుతామని హెచ్చరించారు. అలా జరుగుతున్న సమయంలోనే మార్చి 31వ తేదీన శంకర్,



కౌసల్యలు ఉడుమల్‌పేట బస్టాండుకు వచ్చి బస్సు కోసం వేచిచూస్తున్న సమయంలో కౌసల్య తండ్రి, అతని అనుచరులు శంకర్‌పై దాడి చేసి దారుణంగా హత్యచేశారు. అంతకుముందు కౌసల్యను కిడ్నాప్ చేశాడని అతనిపై పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు చేశారు. అయితే తన ఇష్టంతోనే పెళ్లి చేసుకున్నానని కౌసల్య పేర్కొంది.


శంకర్‌కు హత్యకు కౌసల్య తొలి సాక్షి. ఆమె కోర్టులో తల్లిదండ్రులకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పింది. ఆమెపై అనేక ఒత్తిడులు ఉన్నా ధైర్యంగా నిలబడింది. ఆమె సాక్ష్యంతో కౌసల్య తండ్రి, అతని అనుచరులు ఐదుగురికి కోర్టు మరణశిక్ష విధించింది. ఒకరికి జీవితఖైదు విధించింది. కాగా, నిర్దోషులుగా విడుదలైన తల్లి, మేన మామలపై అప్పీలుకు వెళతానని కౌసల్య చెబుతోంది. శంకర్‌లా మరొకరికి అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో తాను కోర్టులో సాక్ష్యం చెప్పానని పేర్కొంది.


ఇంజనీరు కావాలనుకున్న శంకర్‌ను కులం పేరుతో చంపారు. దీనికి వ్యతిరేకంగా నేను పోరాడుతున్నానని పేర్కొంది. ఆమె ఉద్యోగం చేస్తున్న నీలగిరిలోని వెల్లింగ్టన్ పట్టణంలో కులానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తానని పేర్కొంది. అలాగే శంకర్ గ్రామంలో పిల్లలకు ట్యూషన్ చెబుతోంది. దళిత సంప్రదాయ డ్రమ్‌ను వారికి నేర్పిస్తోంది. దీని ద్వారానే దళితుల విముక్తికి ప్రచారం చేస్తానని చెబుతోంది. ' మా పిల్లలకు విద్య అవసరం. దాని కోసం నేను పనిచేస్తాను' అని కౌసల్య చెబుతోంది. ఆమె ప్రస్తుతం ప్రభుత్వం, తన పట్ల సానుభూతి చూపే వారి సాయంతో ఇంటిని నిర్మించుకుని, అక్కడే ఉంటోంది.

దీనిపై దళిత హక్కుల కోసం పనిచేస్తున్న ఎన్‌జిఓ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కతిర్ మాట్లాడుతూ కౌసల్య నిర్ణయం అసాధారణమైందని తెలిపారు. తల్లిదండ్రులకు వ్యతిరేకంగా ఎవరూ ఇటువంటి నిర్ణయం ఇంతవరకు తీసుకోలేదని తెలిపారు.

తమిళనాడులో 2016 నుండి ఇప్పటి వరకూ సుమారు 89 పరువు హత్యలు జరిగినట్లు ఒక నివేదిక వెల్లడించిందని తెలిపారు. ఇటువంటి హత్యలో అమ్మాయిల తల్లిదండ్రులే నిందితులుగా ఉంటారని, చాలా కేసుల్లో వారు స్వేచ్ఛగా విడుదలై బయటకు వెళ్లిపోయారని తెలిపారు. కౌసల్య విషయంలో మాత్రం కౌసల్య సాక్ష్యంతో పాటు, స్థానికంగా ఉన్న సిసి టివి ఫుటేజ్ కీలకంగా మారిందని తెలిపారు.

శంకర్ హత్య అనంతరం కొంతకాలం మానసిక ఒత్తిడికి గురైన కౌసల్య శంకర్‌ను సమాధి చేసిన ప్రాంతానికి వెళ్లి గంటల తరబడి కూర్చుని వచ్చేదని, ఒకరోజు ఆత్మహత్యకు కూడా ప్రయత్నించిందని శంకర్ తండ్రి వెలసామి పేర్కొన్నారు. అనంతరం ఆమె తేరుకుందని ,ప్రస్తుతం కౌసల్య ఒక శక్తిగా మారిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) నాయకురాలు అమృతం తెలిపారు. ప్రసుత్తం ఈ.వి.పెరియార్ పుస్తకాలను చదవడం మొదలుపెట్టిందని పేర్కొన్నారు. అలాగే బుల్లెట్ నడపడం కూడా నేర్చుకున్నాను, నా జుట్టును నాకు నచ్చినట్లు మార్చుకున్నాను, నాకు ఇష్టమైన మార్గాన్ని ఎంచుకున్నాను' అని కౌసల్య తెలిపింది.






కంప్యూటర్ విద్యాభ్యాసం - యువతలో వ్యక్తిత్వ వికాసం





ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం

# సామాజిక ఉద్యమాల సమరభేరి మ్రోగించు

పల్లవి :- సామాజిక ఉద్యమాల సారధిగా నేడు
సమరశంఖమూదింది కెవిపియస్ చూడు...
కులవిక్షకూల్చాలని - సమరాజ్యం కావాలని
అణిగిమణిగివుండొద్దని - హక్కులకై పోరాడని
॥సామాజిక॥

1.చరణం :- అలనాడు పాలకులు దోపిడీకి రక్షగా
శ్రమజీవులకేసినారు శూద్రవర్ణశిక్షను
మనువాదులు రగిలించిన మాయదారిచిచ్చు
వదలకుంది ఈనాటికి వాడవాడ ఆ వుచ్చు
॥సామాజిక॥

2.చరణం :- వేదాలను సృష్టించి నాదాలుగ వినిపించి
కులవృత్తులు ఎంచారు తలరాతలు గీశారు
కడజాతివాళ్ళంటూ కట్టుకథలు చెప్పారు
ఆ తరతరాల పురాణాలు తగలెయ్యగ తరలండని
॥సామాజిక॥

3.చరణం :- గుడికొద్దని బడికొద్దని భూములాస్థులసలొద్దని
వృత్తినుండి మారొద్దని ఊరినడుమ వుండొద్దని
ప్రశ్నించే తత్వమొద్దు పాలన మీకొద్దంటూ
పెట్టినట్టి కట్టుబాట్లు కట్లు తెంచి గుట్టువిప్పు
॥సామాజిక॥

4.చరణం :- మహనీయుల త్యాగాలు సాధించిన ఫలితాలు
కనుమరుగౌతున్నాయి కాపాడుకుందమంటు
హక్కులను చట్టాలను హరించేటి శక్తులను
ప్రతిఘటించ పయనమవ్వు కెవిపియస్ జండాపట్టి
॥సామాజిక॥


*రచన :- కంకణాల ఆంజనేయులు,*
*వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి,*
*9490300370.*


చరిత్ర పుటల్లో
నా వేలిముద్రలని
చెరిపెయాలన్నజి
నీ ప్రయత్నం ఇంకా నేరవేరకపోవచ్చు

ఎందుకంటే
ఇప్పుడు నేను
ఇక్కడ ఒక అక్షరమై మొలకేత్తుతున్నాను

కాలం మీద
నా అస్తిత్వాన్ని
కాలరాయాలన్నజి
నీ కుతంత్రం ఇక సాగకపోవచ్చు

ఎందుకంటే
ఇప్పుడు నేను
ఇక్కడ కాలపురుషుడనై పుట్టుకోస్తున్నాను

ఇక
నువ్వు నిర్మించిన
నాగరికతలు ద్వంసం కావొచ్చు

ఎందుకంటే
ఇప్పుడు నేను
ఇక్కడ మా తాత, ముత్తాతల
సమాధుల పునాదుల మీద
ఒక నూతన నాగరికతను నిర్మిస్తున్నాను

ఇక నువ్వు
మనిషిగా మరణించవొచ్చు

ఎందుకంటే
ఇప్పుడు నేను
ఇక్కడ నేను ఒక నూత్న మానవుడిగా
అవతరిస్తున్నాను ...


కారెం శశిధర్
**94919 91918**

# రేపటి సూర్యులం

ఈ మట్టికి పూసిన గడ్డి పువ్వులం మేము
మీ అడుగుల కింద మొలిచిన చైతన్య కెరటాలం మేము
మీ పాదాల కింద నలిగిన పొన్నులము
మీ పాదాలను గుచ్చే ముళ్లవుతాం సహనం నశించిననాడు

మట్టికున్నంత సహనముంది
మింటికెగసే ఆశయమూ వుంది
పంచములని పాతాళానికి తొక్కాలనుకుంటే
పాంచజన్యం పూరించే పార్థులం మేము

అమృతం తాగినా విషంగక్కే మనువు నువ్వు
గంజిబువ్వ తిన్నా విశ్వాసం నింపుకున్న మనిషులం మేము
దోచుకోవడం దాచుకోవడం నీ నైజం
శ్రామిక జన జీవన సౌందర్యం మా తేజం

వాడబతుకును దీపశిఖలుగా జ్వలింపజేయగలం
ఆకలిబాధను ఆయుధాలుగా మలచగలం
కులహంకార ముసుగులను తొలగించగలం
నపుంసక రాజకీయ క్రీడలను ఎదిరించగలం

సమానత్వం కోసం
హక్కుల కోసం
మా పోరాటం
మేము నిలుచున్న చోటే యుద్ధరంగం
మేము శ్రామిక సైనికులం
పోరాట యోధులం...రేపటి సూర్యులం

– ఉదయ
**29-12-2017**

## అస్పృశ్యత – అసమానత – అంతుచూడ లే లే

పల్లవి : దళిత గుండె డప్పు మోత మ్రోగుతోంది
కెవిపిఎస్ జెండా మనల పిలుస్తోంది
అర్ధరాత్రి స్వతంత్రం బ్రతుకు మార్చలేదులే
అస్పృశ్యత అసమానత అంతు చూడలే... లే

చరణం : ఆదిమ సమాజంలో మనుషులంతా ఒక్కటే
పని విభజన కొరకు నాడు జన విభజన జరిగే
కాలగతిలో వృత్తులన్ని కులాలుగా మారే
నాల్గు తలల హైందవం పగడవిప్పి ఆడే
అనాదిగా జరుగుతున్న ఆదిపత్య తంత్రమిది
సోమరులను కాపాడే మనువుగాడి కుతంత్రమిది ॥దళిత॥

2. హీనకులముగా చూసే అగ్రవర్ణచూపులు
గుండెలోన గాయాలను చేసే పిడిబాకులు
గునపంతో పొడిచినా బాధ ఓర్చుకోగలం
అంటరాని మంటలు ఎలా తట్టుకోగలం
కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం
కుల నిర్మూలన వైపు చూపుతోంది మార్గం ॥దళిత॥

3. చారెడంత భూమిమనకు సొంతాస్తిగ లేనోళ్ళం
చస్తే పూడ్చడానికింత జాగ నోచుకోనోళ్ళం
పోరుజెస్తే పోరంబోకు భూములు మనకిచ్చారు
ప్రాజెక్టుల పేరుతో మళ్ళీ గుంజుకున్నారు
ఆర్థికంగా అణిచివేసే ధనిక వర్గ కుట్రలు
సమానత్వ సాధనతో కూల్చువారి కోటలు ॥దళిత॥

4. బడుగుజనుల ఆత్మబలం మహాత్మపూలె త్యాగం
మనుస్మృతిని తగులెట్టిన అంబేద్కర్ ఆశయం
కుల వివక్ష నెదిరించిన సుందరయ్య సాహసం
వారందరి జీవితాలు మనకెంతో ఆదర్శం
హిందూత్వం మాటున అణిచే కుల చట్రం
మట్టు పెట్టి నిలుపుదాం ఆత్మగౌరవం ॥దళిత॥

**రచన : బి.దశరథ,**

**పి.ఎన్.ఎం.గౌరవ అధ్యక్షులు**

**9440437995**